www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 15   సంచిక : 63 శనివారం, నవంబర్ 29, 2025 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# అమరావతి పునర్నిర్మాణం
# సంతోషదాయకం

**అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం**
**రాజధాని నిర్మించడం మూమూలు విషయం కాదు**
**రాజధ్దానిలో బ్యాంకులన్నీ ఒకేచోటకు రావడం సంతోషం**
**రైతులకు అండగా కార్యకలాపాలు సాగాలని ఆర్థికమంత్రి ఆకాంక్ష**
**అమరావతిలో పుల బ్యాంకులకు నిర్మలాసీతారామన్ శంకుస్థాపన**




**అమరావతి,నవంబర్ 28 :** రాజధా నిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద



మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సాతీరామన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషం. దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదు. నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారు. అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటింది. ఇంత పెద్ద నగరానికి మిగతా2లో...







# గోవాలో 77 అడుగుల శ్రీరాముడి
# కంచు విగ్రహం

**- ప్రధాని మోడీ చేతుల మీదుగా ఆవిష్కరణ**

**గోవా,నవంబర్ 28 :** దక్షిణ గోవా కనకోన పట్టణంలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్టగాలి జీవోత్తం మఠం లో ఏర్పాటు చేసిన 77 అడుగుల ఎత్తైన శ్రీరాముని కంచు విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆవిష్కరించారు. మఠం 550వ వార్షికోత్సవం సందర్భంగా ఈ విగ్రహావిష్కరణ జరిగింది. సాధువులు, సంతులతో మిగతా2లో...

## ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్
# పనితీరు అద్భుతం

**మోడీ అండతో అమరావతి పునర్నిర్మాణం**
**గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన రాజధాని**
**బ్యాంకింగ్ రంగ సంస్థల రాకతో ఆర్థిక పరిపుష్టి**
**వేలాదిమందికి ఉద్యోగావకాశాలకు ఆస్కారం**
**రాయలసీమకు వృధాజలాలలు తరలిస్తాం**
**ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**




**అమరావతి,నవంబర్ 28 :** గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన అమరావతి రాజధాని పనుల్ని ప్రధా ని మోదీ పునఃప్రారంభించారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని నిర్మాణానికి 34 వేల ఎకరాలను మిగతా2లో...


2లో

## పంచాయితీ ఎన్నికలపై
# సిఎం ఫోకస్

**- 1నుంచి రేవంత్ జిల్లాల పర్యటన**

**హైదరాబాద్,నవంబర్ 28 :** పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సిఎం మరోమారు జిల్లాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థలను గెలిపించేందుకు ప్రచారం నిర్వహించను న్నారు. ఈ క్రమంలో జిల్లాల పర్యటనకు మిగతా2లో...

## కెసిఆర్ దొంగదీక్షలతో
# తెలంగాణ రాలే

● ఉనికి కోసం దీక్షాదివస్ పేరుతో డ్రామాలు ● సోనియా దయవల్లనే తెలంగాణ సాకారం ● ఎస్సీ,ఎస్టీ, బిసి విద్యార్థుల త్యాగాలు మరువలేనివి ● బిసి రిజర్వేషన్ల అంశం ముగియలేదు ● మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



**హైదరాబాద్,నవంబర్ 28 :** తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్ష కారణంగానే తెలంగాణ రాలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తీసుకున్న నిర్ణయం వల్లనే తెలంగాణ సాకారమయ్యిందన్నారు. అంతేగానీ కెసిఆర్ దొంగ దీక్షలతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం మిగతా2లో...

## ఢిల్లీ కాలుష్యంపై
# ప్రణాళిక ఏదీ..?

- మోడీపై మరోమారు రాహుల్ విమర్శలు
- పార్లమెంటులో చర్చిస్తామని వెల్లడి



**న్యూఢిల్లీ,నవంబర్ 28 :** దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడు తోంది. స్వచ్ఛమైన గాలి లేక నగర వాసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వృద్ధులు, పిల్లల పరిస్థితి అయితే మరీ దయనీయంగా మారింది. అనేక ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఇక ప్రజలు బయటకు మిగతా2లో...

## చిరంజీవి ట్రస్ట్‌కు
# విదేశీ విరాళాలు

**- కేంద్రం అనుమతి లభ్యం**



**హైదరాబాద్, 28 :** మెగాస్టార్ చిరంజీవి సేవా కార్య క్రమాలను మరింత విస్తరించేందుకు మరో అవకాశం చిక్కింది. చెప్పన వసరం లేదు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వేలాది మందికి మిగతా2లో...

## యంగ్ ఇండియా
# స్కూల్స్ కాదు..

● పురుగలన్నం లేకుండా కాపాడండి
● ఎక్స్ వేదికగా హరీష్ రావు డిమాండ్



**హైదరాబాద్,నవంబర్ 28 :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్ల ఏర్పాటు మిగతా2లో...



## అధికారాలను హరించేదిగా
# కేంద్ర విత్తన బిల్లు

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్,నవంబర్ 28 :** రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను హరించే విధంగా కేంద్ర విత్తన బిల్లు ఉందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన ముసాయిదా బిల్లుపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు.. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీలో మిగతా2లో...

## హైదరాబాద్ రైల్వే స్టేషన్ల
# అభివృద్ధి: కిషన్ రెడ్డి




**హైదరాబాద్,నవంబర్ 28 :** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాదిలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి శుక్రవారం కేంద్రమంత్రి పరిశీలించారు. హైదరాబాద్‌లోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామన్నారు. హైటెక్ సిటీతో పోటీపడే విధంగా అక్కడి రైల్వే స్టేషన్‌ను మిగతా2లో...


2లో

## పంచాయితీ ఎన్నికలకు
# లైన్ క్లీయర్

**ఈ దశలో స్టే విధించలేమని స్పష్టీకరణ**
**తామే ఎన్నికలు నిర్వహించాలని..స్టే ఎలా విధిస్తాం**
**పిటిషనర్‌ను ప్రశ్నించిన ధర్మాసనం**

## అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలు వస్తున్నాయి. 5 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఫై÷నాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినంద నీయం అని నిర్మల అన్నారు. రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. బ్యాంకుల న్నీ రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవటం బాధ్యత.
బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. 25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్య్రరేఖ నుంచి బయటకు వచ్చారు. ధృతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి. రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి. అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయన్నారు. రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి. కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి. గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి. ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.. ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ఎ÷-లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఇదని గుర్తు చేశారు. రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నానని ఆమె అన్నారు.

## ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పనితీరు అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)

త్యాగం చేసిన రైతులకు ధన్యవాదాలు. ప్రపంచంలో స్ఫూర్తిదాయకమైన ల్యాండ్ పూలింగ్ విధానంలో భూముల పొందిన ప్రాంతం అమరావతి అని గుర్తు చేశారు. రూ.15 వేల కోట్లను రాజధాని పునర్నిర్మాణానికి కేటాయించారు. రూ.1,334 కోట్లతో బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేయడం సంతోషదాయకం. బ్యాంకులు, బీమా కంపెనీల ఏర్పాటుతో 6,556 మందికి ఉద్యోగాలు కూడా వస్తాయన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పేరిట బ్యాంకులు, ఆర్థిక సంస్థల కోసం అమరావతిలో స్థలం కేటాయించాం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, కెనరాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడీబీఐ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఆప్కాబ్, నాబార్డ్, న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లు వచ్చాయని అన్నారు. సంస్థలన్నీ తమ ప్రధాన కార్యాలయాలను అద్భుతంగా నిర్మించాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ప్రతీ ఇంట్లో మహిళలే ఆర్థిక మంత్రులు. మన దేశానికి కూడా మహిళా ఆర్థిక మంత్రే ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంలో ఆమె అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారు. దేశాన్ని ప్రధాన మంత్రి అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే... ఆర్థికమంత్రి ఆదేస్థాయిలో సహకరిస్తున్నారు. జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ పెరగటంతో పాటు సామాన్యులకూ లబ్ది కలిగిందని బాబు అన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ సంస్థ ఓ కాస్మోస్ ప్లానెటోరియం నిర్మాణానికి ఒప్పందం జరిగింది. ప్లానెటోరియం ఏర్పాటు చేసేందుకు అమరావతిలో స్థలం కూడా కేటాయించాం. ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థ, గతంలో విభజన వల్ల జరిగిన నష్టాల నుంచి ఇప్పుడే గాడిన పడుతున్నాం. ఇంకా ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి సాధించగలం అన్న విశ్వాసం మాకు ఉంది. త్వరలోనే సీడ్ యాక్సెస్ రహదారి కూడా పూర్తి అవుతుంది. 2028 కల్లా నిర్మాణాలు పూర్తి అవుతాయి. 7 జాతీయ రహదారులు, రైల్వేలైన్లు అమరావతికి కనెక్టు అవుతాయి. అమరావతి పూర్తిగా గ్రీన్, బ్లూ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. భారతదేశం గర్వపడేలా అమరావతిని నిర్మాణం చేస్తాం. విట్, ఎస్ఆర్ఎం, బిట్స్ పిలానీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు అమరావతికి వచ్చాయి. క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటర్ కూడా ఏర్పాటు చేయబోతున్నాం. ఫైనాన్షియల్ డిస్టిక్ట్ ద్వారా ఆర్థిక లావాదేవీలు పెద్ద ఎత్తున జరిగేలా ప్రణాళిక చేశాం. 2047కి భారత్ అగ్రస్థానంలో ఉంటుంది. అందులో ఏపీది కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆశ వదులుకున్న పోలవరాన్ని మళ్లీ రీస్ట్రక్చర్ చేసేందుకు కేంద్రం సహకరించింది. రూ.400 కోట్లతో కట్టిన డయాఫ్రాం వాల్ ధ్వంసం అయితే మళ్లీ రూ.1,000 కోట్లు ఇచ్చి డయాఫ్రాం వాల్ నిర్మాణం చేసేందుకు నిధులిచ్చారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అలాగే 2028 నాటికి కూడా అమరావతి నిర్మాణాలు పూర్తి అవుతాయి. పరిశ్రమలు రాకుండా పారిపోయిన ఏపీకి మళ్లీ కూటమిపై భరోసాతో పెట్టుబడులు వస్తున్నాయి. రూ.1.37లక్షల కోట్ల పెట్టుబడులతో గూగుల్ విశాఖకు వస్తోంది.
గోదావరి, కృష్ణా నదుల నుంచి వేల టీఎంసీల నీళ్లు సముద్రంలో వృధాగా కలుస్తున్నాయి. పోలవరం నుంచి నల్లమల సాగర్ లింక్ ద్వారా నీళ్లు తీసుకెళ్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుంది. పూర్వోదయ ప్రాజెక్టు కింద ఉదారంగా నిధులు ఇస్తే రాయలసీమ, ఉత్తరాంధ్ర, మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి అవుతాయి. కేంద్ర సహకారం వల్ల చాలా వరకూ రాష్ట్రం రికవర్ అవుతోంది. నిలదొక్కుకుని దేశప్రగతికి, సంపదకు బ్యాక్ బోన్ గా ఏపీ నిలబడుతుందని హామీ ఇస్తున్నాను. కేంద్ర సహకారంతో అమరావతి అన్ స్టాపబుల్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

(మొదటి పేజీ తరువాయి)

చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో కేసీఆర్, ఆయన పార్టీకి నూకలు చెల్లిపోయాయని భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీజేపీ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

## యంగ్ ఇండియా స్కూల్స్ కాదు..

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నామని చెప్పుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆహారం అందించలేని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పురుగులతో కూడిన అన్నం అందించిన ఘటనను గుర్తుచేస్తూ, ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు. సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నిసార్లు సమీక్షలు జరిపారో, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న వారిపై ఇప్పటిదాకా ఎన్ని చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామని అన్న మాటలు ఎక్కడికి పోయాయి? మీ మాటలకు విలువ లేదు, ఆచరణలో దిక్కులేదని హరీష్ రావు విమర్శించారు. పాఠశాలల్లో ఆహార నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులే రోడ్ల మీదకు వచ్చి 'పురుగులన్నం మాకు వద్దు' అని నిలదీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నిం చారు. రెండు సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కాంలతోనే నిండిపోయిందని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టలేదని హరీష్ రావు ఆరోపించారు.

## హైదరాబాద్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి: కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నట్టు చెప్పారు. రూ.35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుతున్నాయని, వచ్చే ఫిబ్రవరి లోపు తొలి విడత పూర్తవుతాయన్నారు. సంక్రాంతి సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లు ఇక్కడ ఆపుతామని పేర్కొన్నారు.

## అంబర్‌పేట ఎస్ఐ గన్ మిస్ కేసు

**• కొనసాగుతున్న విచారణ**



**హైదరాబాద్,నవంబర్ 28 :** అంబర్‌పేట్ ఎస్ఐ గన్ మిస్సింగ్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. గన్ మిస్సింగ్‌పై ఎస్ఐ భానుప్రకాష్ రెడ్డి పొంతనలేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ పెట్టానో గుర్తులేదు అంటూ సమాధానాలు ఇస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భాను ప్రకాష్ ఐదు నెలల క్రితమే గన్‌ను మిస్ చేశాడు. జర్నీలో ఎక్కడో బ్యాగ్ పోగొట్టుకున్నా అని చెబుతూ వచ్చాడు. అయితే గత ఐదు నెలల నుంచి గన్ మిస్ అయిన విషయాన్ని పై అధికారులకు చెప్పకుండా ఎస్ఐ దాచిపెట్టినట్లు తెలుస్తోంది. మరొక ఉద్యోగం రావడంతో ఏపీకి వెళ్లేందుకు ఎన్వోసీని ఎస్ఐ అడుగగా.. సర్వీస్ రివాల్వర్ ఇవ్వాలని వారు సూచించారు. దీంతో అసలు బండారం బయటపడింది. ఎస్ఐ భానుప్రకాష్ తన గన్‌ను మిస్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో అంబర్‌పేట్ పోలీసులు ఇన్వెస్టిగేషన్ కొనసాగుతోంది. రోవైపు పోలీసు శాఖకు మచ్చ తెచ్చే విధంగా ఎస్ఐ ప్రవర్తించినట్లు తెలుస్తోంది.

## గోవాలో 77 అడుగుల శ్రీరాముడి కంచు విగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

తనకున్న ఆధాత్మిత అనుబంధాన్ని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. ప్రజలు తమ సంస్కృతితో మమేకమయ్యేందుకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మఠం 550వ వార్షికోత్సవంపై ఆర్గనైజేషన్ కమిటీ జాయింట్ కన్వీనర్ ఎస్ ముకుంద్ కామత్ మాట్లాడుతూ, 15,000 మంది ఈ ఈవెంట్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. శంకర్ మహదేవన్, అనూప్ జలోటా తదితర ప్రముఖ కళా కారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్టగాలి జీవోత్తం మఠం తొలి సారస్వత బ్రాహ్మిణ్ వైష్ణవ మఠమని పీఎంఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. దక్షిణ గోవాలోని పార్టగాలిలో మఠం ప్రధాన కార్యాలయం ఉంది. 13వ శతాబ్దంలో జగద్గురు మధ్వాచార్యులు స్థాపించిన ద్వైత సిద్దాంతాన్ని ఈ మఠం అనుసరిస్తుందని పేర్కొంది.

## ఢిల్లీ కాలుష్యంపై ప్రణాళిక ఏదీ..?

(మొదటి పేజీ తరువాయి)

రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ప్రస్తుతం వాతావరణం మరింత దారుణంగా తయారైంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని ఢిల్లీ వాసులు కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. ఢిల్లీలో జీవించలేక పోతున్నామని వాపోయారు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఢిల్లీలో అత్యవసర ఆరోగ్య పరిస్థితిని విధించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఢిల్లీ కాలుష్యంపై చర్చ జరగాల్సిందేనని కోరారు. నేను కలిసిన ప్రతి తల్లి నాకు ఒకటే చెప్పారు. బిడ్డలు విషపూరిత గాలిని పీల్చుకుంటున్నారని. నీరసించి పోవడమే కాకండా భయపడు తున్నారని చెప్పారు. ఆందోళనగా ఉంటున్నారని వాపోయారు. మోడీ జీ.. భారతదేశ పిల్లలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మీరెలా మౌనంగా ఉండగల్గుతున్నారు? మీ ప్రభుత్వానికి ఎందుకు అత్యవసర ప్రణాళిక లేదు. జవాబుదారీతనం లేదా? అంటూ రాహుల్ గాంధీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితిని పరిష్కరించడానికి దేశానికి ఒక కార్యాచరణ ప్రణాళిక అవసరమన్నారు. మన పిల్లలు స్వచ్ఛమైన గాలికి అర్హులు- సాకులు, పరధ్యానాలు కాదని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చర్చ జరపాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. డిసెంబర్ 1 నుంచే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. నవంబర్ 30న ఆల్ పార్టీ మీటింగ్ జరగనుంది.

## చిరంజీవి ట్రస్ట్‌కు విదేశీ విరాళాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సహాయం అందించారు. అయితే ఆయన సేవాగుణం నుంచే ఉద్భవించినదే 'చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్'. దాదాపు 27 ఏళ్లుగా ఈ సంస్థ ద్వారా బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ సేవలతో ఎంతో మంది రక్తం, నేత్రాలు పొంది పునర్జీవనం పొందుతున్నారు. కరోనా సమయంలో కూడా ఈ ట్రస్ట్ విశేష సేవలను అందించింది. తాజాగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. కేంద్ర హోంశాఖ ఒక శుభవార్తను ప్రకటించింది. చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఎఫ్‌సీఆర్ఏ కింద నమోదు చేసుకునేందుకు కేంద్ర హోంశాఖ అవకాశం కల్పించింది. దీనిద్వారా ఈ ట్రస్ట్ ఇకపై విదేశాల నుంచి కూడా విరాళాలు తీసుకునే వెసులుబాటును పొందింది.

## పంచాయితీ ఎన్నికలకు లైన్ క్లియర్

**హైదరాబాద్,నవంబర్ 28 :** పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. సబ్ క్యాటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలు రద్దు చేయాలని కోరుకుంటున్నారా..? అని పిటీషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ జీవో- 46పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. 42 శాతం రిజర్వేషన్ జీవో విచారణ సమయంలో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని తామే చెప్పినట్లు హైకోర్టు గుర్తు చేసింది. గతంలో 2009లో ఇదే తరహా పరిస్థితి వచ్చినప్పుడు జీహెచ్ఎంసీ ఎలక్షన్‌ను రద్దు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలపగా.. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండకూడదని ఈసీ అడ్వొకేట్ చెప్పుకొచ్చారు. అయితే, ఈ దశలో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని మరోసారి స్పష్టం చేసింది. తామే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించి, తామే స్టే ఎలా ఇస్తాం. అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో డెడికేటెడ్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేసి కాపీ ఇవ్వాలని పిటిషనర్ న్యాయవాది కోరారు. అందుకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. సబ్ కేటగిరి రిజర్వేషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆరు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం హుకుం జారీ చేసింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరంపై వ్యక్తం చేస్తూ గురువారం వెనుకబడిన కులసంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈక్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎన్నికల పక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని ప్రశ్నించింది.

## పంచాయితీ ఎన్నికలపై సిఎం ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

సీఎం సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది. మొత్తం ఆరు రోజుల పాటు సీఎం జిల్లాల టూర్ కొనసాగనుంది. ఆరు రోజులు ఆరు జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటించనున్నారు. సీఎం పర్యటన షెడ్యూల్ ఇలావుంటి. 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం, 3న కరీంనగర్ జిల్లా హుస్నా బాద్, 4న ఆదిలాబాద్, 5న నర్సంపేట, 6న నల్గొండ జిల్లా దేవరకొండలో పర్యటిం చనున్నారు. తెలంగాణలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. మొదటి విడత వచ్చే నెల డిసెంబర్ 11, రెండో విడత డిసెంబర్ 14, మూడో విడత డిసెంబర్ 17న ఉంటుంది. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారని తెలు స్తోంది. తాజాగా, సీఎం రేవంత్ జిల్లాల పర్యటన ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది.

## అధికారాలను హరించేదిగా

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. విత్తన ముసాయిదా బిల్లుపై సర్టిఫికేషన్ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలను నియంత్రించాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేకపోతే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విత్తన ముసాయిదా బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు రాష్ట్ర ప్రభుత్వం తరపున పంపాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. జిల్లాల వారీగా రైతు సమావేశాలు నిర్వహించి సంబంధిత అధికారులు అభిప్రాయ సేకరణ చేయాలని ఆదేశించారు.

## నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలి.

**నామినేషన్ పత్రంలో ఖాళీలు ఉంచకూడదు.**
**జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్.**



**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (పీపుల్స్ న్యూస్)** గ్రామ పంచాయతీ ఎన్నికలలో నామినేషన్ వేసే అభ్యర్థులు పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు వహించాలని , నామినేషన్ పత్రం లో ఖాళీలు ఉంచకూడదని ఈ క్రింది సూచనలు పాటించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.గ్రామ పంచాయతీ ఎన్నికలలో నామినేషన్ దాఖలు పై పలు సూచనలు.నామినేషన్‌తో పాటు ఇద్దరు సాక్షులతో సెల్ఫ్ డిక్లరేషన్ దాఖలు చేయాలి. ఎవరైనా అభ్యర్థి నామినేషన్‌తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్‌ను దాఖలు చేయడంలో విఫలమైతే, అతను/ఆమె దానిని నామినేషన్ వేసే చివరి తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు దాఖలు చేయాలి.డిక్లరేషన్ కోసం అఫిడవిట్ కానీ, నోటరీ కానీ అవసరం లేదు.అన్ని నిలువు వరుసలను పూరించాలి.ఏ కాలమ్‌ను ఖాళీగా ఉంచకూడదు.ఏదైనా వస్తువుకు సంబంధించి అందించడానికి సమాచారం లేకుంటే, సందర్భానుసారంగా "నిల్" లేదా "వర్తించదు" అని పేర్కొనాలి.స్వీయ-డిక్లరేషన్ టైప్ చేయాలి లేదా స్పష్టంగా చక్కగా వ్రాయాలి.అభ్యర్థులు నామినేషన్ పత్రాన్ని పూర్తిగా నింపవలసి ఉంటుంది ఎక్కడ ఖాళీలు ఉంచకూడదు.పోస్టల్, బ్యాంక్ ఖాతా లేదా ఇతర బ్యాంక్ లలో ఖాతాలు అయినా నామినేషన్ వేసే అభ్యర్థి నూతన బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీసుకోవాలి.ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా జత చేయాలి.సర్పంచ్,వార్డ్ మెంబర్ సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసి ఉంటుంది.పై సూచనలను నామినేషన్ వేసే అభ్యర్థులు తప్పక పాటించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించేందుకు ఎస్ఐ బోరగాల అశోక్ కృషి

**-ముందస్తుగా రౌడీ షీటర్ల బైండోవర్**
**-ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి నవంబర్ 28 (పీపుల్స్ న్యూస్):** సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొగుళ్లపల్లి ఎస్ఐ బోరగాల అశోక్ విశేష కృషి చేస్తున్నారు. మండలంలోని రౌడీషీటర్ లకు ముందస్తుగా కౌన్సిలింగ్ ఇచ్చి..వారిని తహసీల్దార్ జాలీ సునీతా రెడ్డి ముందు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బోరగాల అశోక్ మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకునేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, అదేవిధంగా అభ్యర్థులు ఎలాంటి గొడవలకు దిగకుండా..ఎవరి ప్రచారం వారు చేసుకుని ఎన్నికల నియమాలను పాటించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించరాదని, ఒకవేళ ఎన్నికల నియమాలను విస్మరించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పురుగుల మందు సేవించి వృద్ధుడు మృతి

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి నవంబర్ 28 (పీపుల్స్ న్యూస్)** మనస్థాపంతో పురుగుల మందు సేవించి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ బోరగాల అశోక్ కథనం ప్రకారం మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన శ్రీరామ్ రాజీరు (68) తన భార్య గత నాలుగు సంవత్సరాల క్రితం మృతి చెందింది. అప్పటినుండి శ్రీరామ్ రాజీరు ఇంటి వద్ద ఒక్కడే ఉంటూ వ్యవసాయం చేసుకుంటు జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. తన భార్య చనిపోవడంతో ఒంటరివాడైన శ్రీరామ్ రాజీరు మానసికంగా బాధపడుతూ శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం 8 గంటలకు గుర్తు తెలియని పురుగుల మందు తాగగా..గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పరకాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు. మృతుడి కుమారుడు శ్రీరామ్ రఘుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## అంగరంగ వైభవంగా నారగోని దంపతుల కుమార్తె వివాహ వేడుకలు



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి నవంబర్ 28 (పీపుల్స్ న్యూస్)** వరంగల్ నగర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళీ గౌడ్ దంపతుల కుమార్తె అనిక-అనిల్ గౌడ్ ల వివాహ వేడుకలు హన్మకొండలోని హంటర్ రోడ్ లో గల పద్మావతి గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు పార్టీలకతీతంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అతిరథ మహారథులు విచ్చేసి..నూతన వధూవరులను ఆశీర్వదించారు. మూడుముళ్ల బంధంతో.. ఏడడుగుల అనుబంధంతో ఏకమైన ఈ నూతన జంట..ఆ పరమేశ్వరుని అనుగ్రహంతో.. భద్రకాళీ దేవి ఆశీస్సులతో నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో, సుఖ సంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని అతిధులు ఆకాంక్షించారు.

## సూర్యాపేట రణభేరికి ములుగు జిల్లా నుండి భారీగా కదిలిన కల్లుగీత కార్మికులు





**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (పీపుల్స్ న్యూస్):** కల్లుగీత కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాల గడ్డ సూర్యాపేటలో కల్లుగీత రణభేరి బహిరంగ సభ కు 8మండలాల నుండి 1000 మంది గీత కార్మికులు హాజరు కావడం జరిగిందని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.. ఈమెరకు వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా కల్లు గీత కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జిల్లానాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్.గాజుల ఈశ్వర్ గౌడ్. జిల్లా కమిటీ సభ్యులు నక్క యాకయ్య గౌడ్ గండు సదయ్య తిర్రి సంపత్ గౌడ్ గడ్డం శ్రీధర్ గౌడ్.గడ్డం రాజమొగిలి గౌడ్. తాళ్లపల్లి నరేందర్ గౌడ్. సప్పిడి రామ్ నర్సయ్య గౌడ్ జక్కి రాజు గౌడ్ పాల వీరస్వామి గౌడ్ గట్టు రాజు గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ లో లక్ష్మీదేవర - కృష్ణుడి కళ్యాణ మహోత్సవం...







**ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క...**

**ములుగు జిల్లా ప్రతినిధి (వెంకటాపూర్) నవంబర్ 28 (పీపుల్స్ న్యూస్)** మండల కేంద్రంలోని నాయక పోడు కులస్తుల ఆరాధ్య దైవమైన లక్ష్మీ దేవర - కృష్ణుడి కళ్యాణ మహోత్సవానికి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ , శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకపోడు కులస్తులు సాంప్రదాయ పద్ధతిలో ఆహ్వానించి, లక్ష్మీ దేవర వద్ద




ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీదేవర యొక్క ఆశీస్సులు, ఆశీర్వచనాలు మంత్రి సీతక్కకు అందజేశారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి జంగిలి శ్రీలత రవి, గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నోజు శ్రీనివాస్, నాయకులు మిల్కురి ఐలయ్య, చీకుర్తి రమేష్ ,మామిడి శెట్టి స్వామి, కుల పెద్ద మనుషులు గుర్రం రాజు, గుర్రం రమేష్ ,పెరుక పోశాలు, గాలి సమ్మయ్య ,మేకల రాజేష్, ముసలి కనకయ్య, గాలి లక్ష్మణు ,పోలం రమేష్, మేకల సమ్మయ్య, ఖమ్మం సారయ్య, పోలం కృష్ణ, గుర్రం సంపత్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి కోటి, మహిళలు తదితరులు ఉన్నారు.

## భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో సింగరేణి సంస్థ కాలయాపన

**-ఆందోళన చేపట్టి ఓసీ 2ను ముట్టడించిన బాధితులు**
**- బాధితులకు సంఘీభావంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్**



**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (పీపుల్స్ న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆకుదారి వాడ, ఫకీర్ గడ్డ, హనుమాన్ నగర్, మదీనా నగర్, శాంతినగర్ భూ నిర్వాసితులకు నష్టపదిహారం చెల్లించడంలో సింగరేణి సంస్థ పూర్తిగా విఫలమైందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం సింగరేణి సంస్థ భూ నిర్వాసితులు నష్టపరిహారం చెల్లించాలంటూ ఓసీ 2 ప్రాజెక్టును ముట్టడించి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ భూ నిర్వాసితులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. గతంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సింగరేణి సంస్థ చైర్మన్ తో మాట్లాడి భూ నిర్వాసితులకు రూ. 25 కోట్లు మంజూరు చేయించారని, ఇంతవరకు ఆ డబ్బులను భూ నిర్వాసితులకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మూడు నెలల్లో భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పడం..వాటిని ఇంతవరకు చెల్లించకపోవడంతో భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుంటే ఓసీ 2ను అడ్డుకుంటామని, నిరవధిక సమ్మెను చేపడుతామని బుర్ర రమేష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బుర్ర మనోజ్, బుర్ర వేణు, బుర్ర రాజయ్య, విశాల్, తిరుపతి నాయక్, భీమనపల్లి మహేందర్, విస్లావత్ సమ్మయ్య, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన యువ నాయకుడు బోల్లేపెల్లి అజయ్

**-ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని ప్రజలకు విన్నపం**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి నవంబర్ 28( పీపుల్స్ న్యూస్)** :జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామానికి చెందిన యువ నాయకుడు, విద్యావేత్త బోల్లేపల్లి అజయ్ స్వతంత్ర గురువారం నామినేషన్ దాఖలు చేశాడు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడారు. పోతుగల్లు గ్రామం తరాలు మారిన..గ్రామ రూపురేకులు మారలేదని, ఎందరో మంది పాలకులు మారిన గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోతుగల్లు గ్రామ ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపిస్తే..ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను గ్రామ అభివృద్ధికి దోహదపడేలా కృషి చేస్తానని, ప్రజల ఆశలను వమ్ము చేయకుండా..గ్రామ పెద్దల సహకారంతో గ్రామ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా కొంతమంది అక్రమార్కులు ఇసుకా దందాను ప్రోత్సహిస్తూ..భూగర్భ జలాలు అడుగంటుకు పోయే విధంగా చేస్తుంటే..గ్రామంలోని కొంతమంది ఆ దందా తెర వెనుక ఉండి..పోతుగల్లు గ్రామ ప్రజలకు, రైతులకు నీటి కష్టాలు వచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని, తనను సర్పంచ్ గా గెలిపిస్తే ఆ ఇసుకా దందాను పూర్తిగా అడ్డుకుంటానన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ముందుండి ప్రజలకు సేవ చేస్తానన్నారు.

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

**చివరి రోజు 29న, తగిన ఏర్పాట్లు చేయాలి.**
**రేగొండ,గూడెపల్లె కేంద్రాల పరిశీలిన.**



**రేగొండ,నవంబర్ 28(పీపుల్స్ న్యూస్):**మొదటి విడత ఎన్నిక సందర్భంగా 27 నుంచి తీసుకుంటున్న నామినేషన్ కేంద్రాలను శుక్రవారం రేగొండ ,గూడేపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు.నామినేషన్ సందర్శన కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం నామినేషన్ల చివరి రోజుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం రేగొండ మండలంలోని రేగొండ, గూడేపల్లి గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్లు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు చర్యలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘంనిబంధనలను కచ్చితంగా పాటించాలని, అభ్యర్థులకు సమాన అవకాశాలను కల్పించాలని, అలాగే నామినేషన్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, శాంతి యుత వాతావరణం ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణం స్పందిస్తూ సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మొదటి విడత నామినేషన్లకు 29వ తేదీ చివరి రోజు కావడంతో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నామినేషన్ పత్రాలు అధికంగా ఉంచాలని, నామినేషన్లు వెంట వెంటనే స్కాన్ చేసి ఎన్నికల సంఘానికి పంపించేందుకు జి.పి.ఓ లను అదనపు సిబ్బందిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు ఖచ్చితమైన ధ్రువపత్రాలతో నామినేషన్ కేంద్రాలను సంప్రదించాలని, సహాయతకు హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని స్పష్టం చేశారు. అభ్యర్థి ఎన్నికల ఖర్చు వివరాల నమోదుకు ప్రత్యేక బ్యాంక్ ఖాతాలను ప్రారంభించాలని లావా దేవీలు కచ్చితంగా బ్యాంకు ఖాతా నుండి జరపాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో ఎం వెంకటేశ్వరరావు,రిటర్నింగ్ అధికారులు రవికుమార్, గిరిధర్ , తుల్జారాణి, మమతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియమితులైన (టిపియూఎస్) కార్యవర్గం అంకితభావంతో కృషి చేయాలి

**తపస్ (టిపి యుఎస్) జిల్లా అధ్యక్షులు ములుకల్ల తిరుపతి..**



**రేగొండ,నవంబర్28(పీపుల్స్ న్యూస్):**నూతనంగా నియామకమైన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) బలోపేతం, సమస్యల పరిష్కారానికి మండలాల్లో మండల కార్యవర్గం కృషి చేయాలని తపస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ములుకల్ల తిరుపతి పేర్కొన్నారు. శుక్రవారం భూపాలపల్లి డివిజన్ లోని వివిధ మండలాలకు తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎన్నికల నియామకాల జరిగాయి.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం- తపస్(టీపియుఎస్) భూపాలపల్లి డివిజన్ కార్యనిర్వాహక వర్గ సమావేశం రేగొండ మండల కేంద్రంలోని విక్టరీ స్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల కమిటీ నివాకాలను జిల్లా సంఘం ఎన్నికల పర్యవేక్షణలో నియామకాలు చేపట్టారు.ఈ సమావేశంలో భూపాలపల్లి డివిజన్ పరిధిలోని.. రేగొండ,గోరి కొత్తపల్లి, చిట్యాల,టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాలకు అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలన అధికారిగా వ్యవహరించిన కొడకండ్ల శ్రీకాంత్ ప్రకటించి జాబితాను ప్రకటించి వివరాలను వెల్లడించారు. ఈ మేరకు నియమతమైన అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులుగా రేగొండ మండలానికి ముడుపు రమేష్, కనకం అనిల్ గోరీ కొత్తపల్లి మండలానికి పడిదెలా భాస్కరరావు, కర్రే ఉమాదేవి,చిట్యాల మండలానికి సట్లపెల్లి మధు, లకుం రంజిత్ కుమార్ టేకుమట్ల మండలానికి కుడికాల శ్రీనివాస్, బండారి రమేష్ ,భూపాలపల్లి మండలానికి నల్లెల కరుణాకర్,సముద్రాల గిరిధర్ ఆచార్య ,మొగుళ్లపల్లి మండలానికిలి చిదురాల రామకృష్ణ, క్యాతరాజు రవికుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా తపస్ జిల్లా అధ్యక్షులు ములుకల్ల తిరుపతి, జిల్లా గౌరవ అధ్యక్షులు మారబోయిన మహేందర్, సీనియర్ జిల్లా నాయకులు మారబోయిన లక్ష్మీపతి , ఏదుల మనోహర్, కానుగుల రఘుపతి, శ్రీమతి తిరునగరి శాంత,ఎరబాటి దిలీప్ తదితరులతో పాటు వివిధ కాంప్లెక్స్ పాఠశాలల కన్వీనర్ ,కో కన్వీనర్ తపస్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు ఉపాధ్యాయులు ఈ సందర్భంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏదులాపురమును మరో లగచర్లగా తయారు చేయొద్దు



**ఖమ్మం రూరల్, నవంబర్ 28 :** ఎంతో ప్రశాంతంగా ఉన్న ఎదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాన్ని మరో లగచర్లగా తయారు చేయవద్దని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గతంలో గిరిజనులకు కేటాయించిన అసైన్డ్ భూములను వివిధ గిరిజన సంఘాల నాయకులు, బాధిత గిరిజన రైతులతో కలిసి పరిశీలించారు. సర్వే నంబర్ 136కు సంబంధించిన భూమిలో గతంలో తాము వేసుకున్న ఫెన్సింగ్, మామిడి, ఆయిల్‌పామ్ మొక్కలను రెవెన్యూ, పోలీస్ అధికారులు బలవంతంగా తీసివేసిన ప్రాంతాన్ని బాధితులు బానోతు కృష్ణ, రామ్మూర్తి సంఘం నాయకులకు క్షేత్రస్థాయిలో చూపించారు. అనంతరం అదే ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, ఇతర సంఘ నాయకులతో కలిసి రాజేశ్‌నాయక్ మాట్లాడారు.ఒక్కటి కాదు, రెండు కాదు 45 ఏళ్ల కిందట గిరిజనులకు నాటి ప్రభుత్వం అసైన్డ్ పేరుతో భూములు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం వారికి పట్టాదారు పాస్ పుస్తకాలను కూడా ఆ తర్వాత ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 2010 సంవత్సరంలో ఇదే భూమిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కోవాలని ప్రయత్నం చేసిందని, ఇప్పుడు మరోసారి అదే ప్రయత్నం కొనసాగించడం జరిగిందన్నారు. ఒక్కరోజు ముందుగానే నోటీసులు ఇచ్చి గిరిజనులను భయభ్రాంతులకు గురిచేసి రెవెన్యూ అధికారులు గిరిజనుల భూముల్లో ప్రభుత్వ భూమి స్థలంగా బోర్డు పెట్టడం సరికాదన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన బాధిత గిరిజనుడిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, అదే వ్యక్తి పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండగా ఉద్యోగం నుండి సైతం సస్పెండ్ చేయించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.

## కోదాడ కోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలి




**కోదాడ, నవంబర్ 28 :** కోదాడ నూతన కోర్టు పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే పద్మావతి అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శుక్రవారం కోర్టు నూతన భవన పెండింగ్ బిల్లులు రూ.5 కోట్లు విడుదలైన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రోడ్లు, భవనాల అధికారులు, భవన నిర్మాణ కాంట్రాక్టర్ ను బిల్డింగ్ ప్రోగ్రెస్ రిపోర్టు ఇవ్వాలని, ఏ రోజుకు ఆ రోజు పనులు, వారం వారం పనులు ఎంతవరకు జరుగుతున్నాయో రిపోర్టు ఇవ్వాలని, బిల్డింగ్ నిర్మాణ మ్యాప్ ను ప్రదర్శించాలని ఆదేశించారు. పెండింగ్ బిల్లు రూ.5 కోట్లు విడుదలైనందున పనులు వేగవంతం చేయాలన్నారు. 4 కోర్టుల బిల్డింగ్ లో అన్ని సౌకర్యాలు ఉండేలా చూస్తామన్నారు. కోర్టు నిర్మాణం పూర్తి అయ్యేవరకు ప్రతి బిల్లు ఆపకుండా చూస్తానని, పనులు కూడా ఏకకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే కోదాడ కోర్టులో న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు న్యాయస్థానం కావాలని, మోతె మండలాన్ని కోదాడ కోర్టు పరిధిలోకి తీసుకురావాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు, నాగుబండి కృష్ణమూర్తి, ఈదుల కృష్ణయ్య, సిలివేరు వెంకటేశ్వర్లు,కె.ఎల్.ఎన్. ప్రసాద్, సహాయ కార్యదర్శి నయీమ్,కోశాధికారి కోడూరు వెంకటేశ్వర్లు,బండారు రమేష్ బాబు, వి.ధనలక్ష్మి, హుస్సేన్, నవీన్, చలం, కె.మురళి, గట్ల నర్సింహారావు, సంపేట సుధాకర్, రహీం, బెల్లంకొండ గోవర్ధన్, సీతారామరాజు, దావీదు, మిర్యాల మంగయ్య గౌడ్ పాల్గొన్నారు.

## కేసీఆర్ దీక్షపై సోయి లేకుండా మాట్లాడుతున్నారు



**హైదరాబాద్, నవంబర్ 28:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మీద అవాకులు చవాకులు పేలినంత మాత్రాన ఆయన చరిత్ర మారదని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పష్టం చేశారు. 2009 నవంబర్ 29వ తేదీన నాటి టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్ష ఒక చరిత్ర అని ఆయన అభివరి?ంచారు. ఈ దీక్షపై పలువురు సోయి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కొత్త బిచ్చగాళ్లు పొద్దు ఎరగరు అన్నట్లుగా కొంత మంది వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ప్రత్యేక రాష్ట్రం రాకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎక్కడిది?.. తెలంగాణ ప్రభుత్వం ఎక్కడి దంటూ ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలను తలసాని శ్రీనివాసయాదవ్ సూటిగా ప్రశ్నించారు.శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బతుకమ్మ పేరుతో ఆనాడు తమ ప్రభుత్వం చీరలు ప్రస్తుతం ఇందిరమ్మ చీరలంటూ పేరు మార్చారని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ చీరలు పంపిణీకి కేసీఆర్ తన పేరు పెట్టుకోలేదని గుర్తు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ దీక్షా దివాస్‌ను ఘనంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి తల సారి స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్ర తెలియని వాళ్ళు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన తహసీల్దార్

**మహబూబాబాద్ :** భూ భారతి రికార్డుల్లో పేరును నమోదు చేయడానికి లంచం తీసుకుంటూ తహసీల్దార్ ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే..మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామ శివారులోని పడమటి తండా గ్రామపంచాయతీకి చెందిన భూక్యా బాలు అనే రైతు తన తండ్రి మరణించారు.భూక్యా స్వామి మృతి చెందడంతో తండ్రిపేరు మీద ఉన్న భూమిని తన పేరు మీద భూ భారతి రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి తహసీల్దార్ వీరగంటి మహేందర్‌ను కలిశాడు. రూ.25వేల లంచంను డిమాండ్ చేశారు.

## అణగారిన పేదలకు విద్య, స్వేచ్ఛ, సమానత్వం, అందాలి జ్యోతిరావుపూలే

### ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే 135 వ వర్ధంతి.



**భద్రాచలం /ఖమ్మం/నవంబర్ 28/(పీపుల్స్ న్యూస్):** పూలె స్థాపించిన సత్యశోధక సమాజం అణచివేత వ్యతిరేక పోరాటాలకు మార్గదర్శి.ఆయన భార్య సావిత్రిబాయి పూలే, దేశంలో తొలి దళిత బాలికల పాఠశాలను ప్రారంభించారు.పూలే అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన మహాత్మ జ్యోతి రావు పూలే 135 వ వర్ధంతి భద్రాచలంలోని స్థానిక సరోజిని వృద్ధాశ్రమం లో వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు రొట్టెలు ,పళ్ళు పంచి పెట్టడం జరిగింది. ఈ యొక్క మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమానికి టీఎస్ఎస్ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బుయ్యన వీరబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పూలే అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామల సత్యం పాల్గొని వృద్ధులకు వితంతువులకు పళ్ళు, రొట్టెలు పంచి అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశంలో అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ సమానత్వం ,నేల నీరు విద్య అనే ముఖ్యమైన అంశాలతో మాత్మ జ్యోతి రావు పూలే తన ప్రయాణాన్ని కొనసాగించారు సమాజంలో ప్రతి మానవుడికి నేల నీరు విద్య అనేది అందాలని తన భార్యకి చదువు నేర్పించి దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులను చేసిన ఘనత మాత్మ జ్యోతిరావు పూలే ది అని వారు వ్యాఖ్యానించారు అంటరానితనాన్ని కి విద్య లేకపోవటమే ప్రధానమని అనేక పాఠశాల నెలకొల్పి వారు అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించారు అదేవిధంగా కుష్టి కాలరా రోగులకు అనేక సేవా కార్యక్రమాలు చేసినారు ఈ కార్యక్రమం లో పలువురు వక్తలు మాట్లాడుతూ పూలే సేవలను కొనియాడారు ప్రతి ఒక్కరూ పూలే ఆలోచన విధానంతో పనిచేయాలని పాల్గొన్న వక్తలు ప్రశంసించారు ఈ కార్యక్రమంలో టి యస్ యస్ ఏ జిల్లా అధ్యక్షులు బుయ్యన వీరబాబు మాలమహానడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు బొల్లిశెట్టి రంగారావు , నర్సింహాచారి , దేగల శివ,ఏవి రావు , సుధాకర్ అలవాల రాజు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సుమారు 2,500 మంది పోలీసు బలగాలతో బందోబస్తు








**రాచకొండ, క్రైమ్ బ్యూరో, నవంబర్ 28, (పీపుల్స్ న్యూస్ ) :** డిసెంబర్ 8, 9వ తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహేశ్వరం, మిరా?న్ పేటలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కి పోలీసుశాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్ల మధ్య భారీ బందోబస్త్ కల్పిస్తోందని రాచకొండ సిపి సుధీర్ బాబు అన్నారు. శుక్రవారం మహేశ్వరంలో బందోబస్త్ మీద రాచకొండ సిపి సుధీర్ బాబు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, టీజీ ఐసీసీ ఏండి శశాంక్, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి, వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి, ట్రాఫిక్ డీసీపీలతో కలిసి టి రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ కమిటీ సభ్యులతో, వివిధ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారినుండి పోలీసు శాఖకు ఎలాంటి సహాయ సహకారాలు అందించాలి, పోలీసు శాఖ నుండి వారికి ఎలాంటి సహాయ సహకారాలు ఇవ్వాలి అనేదానిపై నిర్వాహక కమిటీ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సదస్సుకు సుమారు 2,500 మంది పోలీసు బలగాలు బందోబస్తులో పాల్గొంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో ఈ సమ్మిట్ నిర్వహిస్తునందున లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులతో పాటు స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్, అక్టోపస్, గ్రేహౌండ్స్, డాగ్, బాంబ్ స్క్వాడ్స్ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమ్మిట్ కి కావాల్సిన సదుపాయాలపై, బేరక్స్, మెస్, కిచెన్, మరుగుదొడ్ల వంటి మౌలిక సదుపాయల గురించి అధికారులతో చర్చించారు. ఈ గ్లోబల్ సమ్మిట్ కి అంతర్జాతీయ పెట్టుబడి సంస్థల ప్రతినిధులు, బహుళ సంస్థల అధినేతలు, దేశీయ సంస్థల ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాలతో కలిపి సుమారు 600 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు అధికారులు వెల్లడించారు. వీరి సహాయక సిబ్బంది సుమారు మూడు వేల మంది రానున్నారు. వీఐపీ ప్రతినిధుల చుట్టూ మూడంచెల భద్రత ఉంటుంది. గ్లోబల్ సమ్మిట్ జరిగే ప్రాంతంలో అడుగడుగునా నిఘా పెట్టేందుకు సుమారు వెయ్యికిపైగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇవన్నీ సెంట్రల్ పోలీసు కంట్రోల్ రూమ్కు అనుసంధానమై ఉంటాయి. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం సుమారు వెయ్యి మంది ట్రాఫిక్ పోలీసులను నియమించనున్నారు. రహదారుల మళ్లింపు, రూట్ మ్యాప్ లు, బారికేడ్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్ నిర్వహణ వంటి వాటి కోసం ట్రాఫిక్ మార్షల్స్ నియమించుకోనున్నారు. ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం, ఇబ్బందులు జరగకుండా ఆయా మార్గాలను పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుంది. సాధారణ ప్రజలు, వాహనదారులకు రెండు రోజుల పాటు ఆయా మార్గాలలో రహదారుల మళ్లింపులు ఉంటాయి. మహిళా పారిశ్రామికవేత్తలు, వక్తల, పెట్టుబడిదారుల భద్రత, రక్షణ కోసం ఉమెన్స్ వింగ్, షీ టీమ్స్ ప్రత్యేకంగా వింగ్ నీ ఏర్పాటు చేశారు.

## దివ్య మృతికి కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### యూనివర్సిటీ విద్యార్థి నాయకులు ఎరవెల్లి జగన్









**కూకట్ పల్లి, నవంబర్ 28, (పీపుల్స్ న్యూస్) :** దివ్య మృతికి కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ విద్యార్థి నాయకులు ఎరవెల్లి జగన్ అన్నారు. జేఎన్టీయూ యూనివర్సిటీ కి సంబంధించిన ఈఈఈ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నందున శుక్రవారం జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలోని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయాన్ని బంద్ చేసి అడ్మిన్ బిల్డింగ్ ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు ఎరవెల్లి జగన్, జవ్వాజి దిలీప్, రాహుల్ నాయక్ మాట్లాడుతూ దివ్యకి ఆరోగ్య సమస్యలు ఉన్నందు కారణంగా కొన్ని రోజులు కాలేజీకి రాకపోవడం వల్ల విద్యార్థిని అటెండెన్స్ లేకపోవడంతో విద్యార్థి మనస్థాపానికి గురి చెంది ఇంట్లో నిన్న మధ్యాహ్నం ఆత్మహత్య చేసుకుందని అన్నారు, దివ్య కి ఆరోగ్య సమస్యలు ఉన్నట్టు వాళ్ళ తల్లిదండ్రులతో సహా విశ్వవిద్యాలయానికి వచ్చి మెడికల్ రిపోర్టులను చూపించుకుంటూ ఆయా ప్రొఫెసర్లను అటెండెన్స్ వేయమని అడగగా ప్రొఫెసర్లు అటెండెన్స్ వేయకపోవడంతో విద్యార్థి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని అన్నారు. యూనివర్సిటీలోని ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు కనీసం అటెండెన్స్ కూడా వెయ్యట్లేదు అని అన్నారు దీనికి కారణమైన వ్యక్తులను వెంటనే సస్పెండ్ చేసి దివ్య ఆత్మకు శాంతి కలగజేపించాలని డిమాండ్ చేశారు. ర్యాంకర్లుగా వస్తున్న విద్యార్థులు కేవలం 65% అటెండెన్స్ తెచ్చుకోవడం లో ఎందుకు విఫలం అవుతున్నారు, ఉపాధ్యాయులు విద్యార్థులను తరగతి గది కి ఎందుకు రప్పించలేక పోతున్నారు అనే విషయం పై సమాలోచనలు చేయాలి.దివ్య మృతికి పూర్తి బాధ్యత జెఎన్టియు విశ్వవిద్యాలయం వహించి దివ్య కుటుంబానికి రూపాయలు కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనియెడల రానున్న రోజుల్లో జెఎన్టియు విశ్వవిద్యాలయంలోని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు దుర్గ ప్రసాద్, సాగర్ నాయక్, శ్రీను, తనుజు, ఆదిత్య, అర్జున్, హేమంత్, రాజ్ కుమార్, ఆనంద్, సాయికుమార్, రోహిత్, చందు, స్టాలిన్, రుత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి

### హెచ్.ఏ.ల్ డీజీమ్ హెచ్.ఆర్. సూర్యకుమార్ రౌత్





**కూకట్ పల్లి, నవంబర్ 28, (పీపుల్స్ న్యూస్ ) :** మహాత్మా జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలు మరువలేనివని హెచ్.ఏ.ల్ డీజీమ్ హెచ్.ఆర్. సూర్యకుమార్ రౌత్ అన్నారు. హెచ్.ఏ.ల్ ఓబీసీ అసోసియేషన్ అధ్యక్షులు రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాలానగర్ డివిజన్ హెచ్.ఏ.ల్ పరిశ్రమ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతి రావు పూలే 135 వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హెచ్.ఏ.ల్ డీజీమ్ హెచ్.ఆర్. సూర్యకుమార్ రౌత్ హాజరై విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకుని యువత సమాజానికి బడుగు బలహీన వర్గాల కు సేవ చేయాలని పిలుపు నిచ్చారు. విద్య యొక్క ప్రాముఖ్యత ను తెలుసుకొని తన భార్య అయిన సావిత్రి భాయ్ పూలే కు విద్య ను నేర్పించి ఆమె ద్వారా పాఠశాలలను ఏర్పాటు చేసి ఎంతో మంది మహిళాలకు విద్యను అందించిన గొప్ప దంపతులుగా చరిత్రలో నిలిచిపోయారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ అసోసియేషన్ లైసన్ ఆఫీసర్ శ్రీహరి రావు, హెచ్ ఆర్ చీఫ్ మేనేజర్ ప్రహ్లద్,ఓబీసీ సీనియర్ లీడర్ అడ్వైసర్ రాంచంద్రయ్య, గుర్తింపు యూనియన్ అధ్యక్షులు మరియు కన్వీనర్ కె. వేంకటాద్రి,గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్నానాగరాజు,చంద్రరావు నాయక్, ఏస్సీ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ బాబు ఎస్. టి. అసోసియేషన్ అధ్యక్షులు చూడమన్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్, సుబ్బయ్య, జీవన్, యశ్వంత్,జయశ్రీ, శాంతి, పల్లవి, భాగ్య, తిమ్మయ్య, భాస్కర్రావు, తమ్మడి మహేందర్, క్రాంతికుమార్, చలం, జోగారావు, నాగేశ్వర్ రావు, లక్ష్మణ్, ఉప్పలయ్య, విజయ్, సురేష్, ఆంజనేయులు, మహేందర్, కిషన్ నాయక్, బాబీ, కృష్ణబాబు, నాగార్జున,ప్రవీణ్,వెంకటపతి,అన్ని ట్రేడ్ యూనియన్ నాయకులు, వివిధ అసోసియేషన్స్ నాయకులు వారి కార్యవర్గ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ















**పటాన్ చెరు, నవంబర్ 28, (పీపుల్స్ న్యూస్ ) :** పటాన్ చెరు పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే. శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామ స్మరణతో మారు మ్రోగింది. అభ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పూజా కార్యక్రమాలు మధ్యాహ్నాం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం నిర్వహించారు. పదునెట్టంబడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు.సుమారు 10 వేల మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు అంటే ఏమిటో.. వీటి వల్ల కలిగే లాభాలు ఏమిటో తెలుసా..?




మన శరీరానికి విటమిన్లు, మినరల్స్ వంటి అనేక పోషకాలు అవసరం అవుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే పోషకాలు అంటే చాలా మంది ఇవే అనుకుంటారు. కానీ ఇంకా మన శరీరానికి కావల్సిన పోషకాలు అనేకం ఉన్నాయి. వాటిల్లో ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు కూడా ఒకటి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. పలు ఆహారాల్లో ఉంటాయి. అయితే చాలా మందికి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అంటే తెలుసు. కానీ మరి ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు అంటే ఏమిటి..? వీటితో మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..? ఏయే ఆహారాలను తీసుకుంటే వీటిని పొందవచ్చు..? అని చాలా మంది ఆలోచిస్తుంటారు. అయితే ఇందుకు పోషకాహార నిపుణులు సమాధానాలు చెబుతున్నారు.శరీర నిర్మాణానికి..ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు అంటే ఆరోగ్యకరమైన కొవ్వులు. ఇవి పలు ఆహారాల్లో ఉంటాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లలాగే ఇవి కూడా ఆరోగ్యకరమైన కొవ్వుల్లో ఒక రకానికి చెందినవి. అందువల్ల వీటిని కూడా మనం తరచూ తీసుకోవాల్సి ఉంటుంది. ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. వీటి వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇంకా అనేక ప్రయోజనాలను పొందవచ్చు. ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లను మన శరీరం తనంతట తానుగా తయారు చేసుకోలేదు. మనం వీటిని ఆహారం ద్వారా శరీరానికి అందించాల్సి ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల శరీరం నిర్మాణం, ఎదుగుదల సరిగ్గా ఉంటాయి. మెదడు పనితీరు మెరుగు పడుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం కాంతివంతంగా మారి సురక్షితంగా ఉంటుంది. అలాగే ఎముకలు దృఢంగా మారుతాయి.స్త్రీ, పురుషుల్లో లోపాలు తగ్గేందుకు..ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. పునరుత్పత్తి వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. దీని వల్ల స్త్రీ, పురుషుల్లో ఉండే లోపాలు తగ్గుతాయి. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు పలు రకాల రూపంలో ఉంటాయి. సాధారణంగా ఇవి లినోలిక్ యాసిడ్ రూపంలో మనకు ఎక్కువగా లభిస్తాయి. ఇది మన శరీరంలో గామా-లినోలిక్ యాసిడ్ (జీఎల్ఏ)గా మార్పు చెందుతుంది. దీన్నే ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్ అంటారు. ఇది శరీరంలోని వాపులను తగ్గిస్తుంది. దీని వల్ల గుండె పోటు, పక్షవాతం రాకుండా చూసుకోవచ్చు. ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు మనకు ఎక్కువగా నూనెలు, విత్తనాల ద్వారా లభిస్తాయి.వేటిలో లభిస్తాయి..ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా బాదంపప్పు, వాల్ నట్స్, పిస్తా, జీడిపప్పు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా సీడ్స్, అవిసె గింజలు, పల్లీలు, చేపలు, మటన్, చికెన్, గుడ్లు వంటి ఆహారాల ద్వారా లభిస్తాయి. అందువల్ల ఈ ఆహారాలను తరచూ తీసుకుంటే ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు లభించి ఆరోగ్యంగా ఉంటారు. అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు. ఇక ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్ల వల్ల శరీరంలోని కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. శరీరం దృఢంగా మారుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు పనితీరు మెరుగు పడి యాక్టివ్‌గా మారుతారు. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఇలా ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్ల వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి.

## నెయ్యితో ఇంటి చిట్కాలు.. ఏయే అనారోగ్య సమస్యలకు నెయ్యిని ఎలా ఉపయోగించాలంటే..?



భారతీయులు నెయ్యిని ఎంతో పురాతన కాలం నుంచే ఉపయోగి స్తున్నారు. ఒకప్పుడు దాదాపుగా అందరు ఇళ్లలోనూ నెయ్యి ఉండేది. కానీ ఇప్పుడు నెయ్యిని బయట కొనాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే ఆయుర్వేద ప్రకారం నెయ్యిలో అనేక ఔషధ గుణాలు, పోషకాలు ఉంటాయి. అందువల్ల నెయ్యిని తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. నెయ్యిలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఇందులో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ ఎ, డి, ఇ, కె, బ్యుటీరిక్ యాసిడ్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. కనుక ఇవి మనకు ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఒకప్పుడు చాలా మంది రోజూ నెయ్యిని భోజనంలో తినేవారు. కానీ ఇప్పుడు అలా తినడం లేదు. కనీసం చిన్నారులకు సైతం నెయ్యిని తినిపించడం లేదు. అయితే నెయ్యితో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని చాలా మందికి తెలుసు. కానీ దీన్ని పలు ఇంటి చిట్కాల్లో ఎలా ఉపయోగించాలి, దీంతో ఎలాంటి అనారోగ్య సమస్యలను ఏవిధంగా నయం చేసుకోవచ్చు.. అని చాలా మందికి తెలియదు.ఈ క్రమంలోనే ఈ విషయాలను ఆయుర్వేద వైద్యులు తెలియజేస్తున్నారు.మలబద్దకం ఉంటే..ప్రస్తుతం చాలా మందికి మలబద్దకం సమస్య ఉంటోంది. అలాంటి వారికి నెయ్యి అద్భుతంగా పనిచేస్తుంది. ఒక టీస్పూన్ నెయ్యిని కరిగించి దాన్ని రాత్రి పూట నిద్రకు ముందు ఒకటీస్పూన్ మోతాదులో సేవించాలి. లేదా ఉదయం పరగడుపునే కూడా తీసుకోవచ్చు. ఇలా చేస్తుంటే మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. నెయ్యిలో ఉండే బ్యుటీరిక్ యాసిడ్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అలాగే ఈ యాసిడ్ వల్ల జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి అవుతాయి. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి సమస్య ఉండదు. దగ్గు, జలుబు వంటి సమస్యలు ఉన్నవారు నెయ్యిని కరిగించి రెండు చుక్కల మోతాదులో రెండు ముక్కు రంధ్రాల్లోనూ వేస్తుండాలి. ఇలా రోజుకు రెండు సార్లు చేయాలి. దీని వల్ల కఫం కరిగిపోతుంది. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.బరువు తగ్గేందుకు..నెయ్యి అంటే కొవ్వులు ఉంటాయి కనుక దీన్ని తింటే బరువు పెరుగుతారని అనుకుంటారు. కానీ ఇందులో నిజం లేదు. మరీ అధికంగా నెయ్యిని తిన్నా, దీంతో వేపుడు వంటి పదార్థాలను, తీపి పదార్థాలను చేసి తిన్నా బరువు పెరుగుతారు. కానీ నెయ్యిని నేరుగా తీసుకుంటే బరువు తగ్గుతారు. నెయ్యిని రోజూ ఒక టీస్పూన్ మోతాదులో ఉదయం పరగడుపునే తింటుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, శరీరానికి అవసరం అయిన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి కొవ్వు కణాలపై పనిచేస్తాయి. కొవ్వు కరిగేలా చేస్తాయి. నెయ్యిలో ఉండే ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు కూడా కొవ్వును కరిగించేందుకు సహాయం చేస్తాయి. కనుక నెయ్యిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ కనీసం ఒక టీస్పూన్ మోతాదులో నెయ్యిని తింటుంటే ఉపయోగం ఉంటుంది. దీంతో బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.షుగర్ ఉన్నవారికి..ఇక షుగర్ ఉన్నవారికి కూడా నెయ్యి మేలు చేస్తుంది. సాధారణంగా షుగర్ ఉన్నవారు అన్నం తినేందుకు వెనుకాడుతారు. చపాతీలను అధికంగా తింటారు. కానీ నెయ్యి వేసి కలిపితే అన్నం గ్లైసీమిక్ ఇండెక్స్ తగ్గుతుంది. దీంతో అలాంటి అన్నాన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు వెంటనే పెరగవు. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు అన్నాన్ని తినదలిస్తే కాస్త నెయ్యి వేసి తింటే ఉపయోగం ఉంటుంది. అలాగే నెయ్యిని చపాతీలపై వేసి కాల్చి కూడా తినవచ్చు. ఇలా చేసినా కూడా చపాతీల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ తగ్గుతుంది. దీంతో అలాంటి చపాతీలను తింటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఇలా డయాబెటిస్ ఉన్నవారికి నెయ్యి మేలు చేస్తుంది. ఇక చర్మాన్ని రక్షించుకోవడం కోసం కూడా నెయ్యి పనిచేస్తుంది. నెయ్యిని కాస్త తీసుకుని అందులో కొద్దిగా శనగపిండి, పసుపు, నీళ్లు వేపి కలిపి మెత్తని పేస్టులా మార్చాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తొలగిపోయి ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది. ఇలా నెయ్యిని పలు ఇంటి చిట్కాల్లో ఉపయోగించి అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

## విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా

# సహకారం అందించాలి

### పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి








**పటాన్ చెరు, నవంబర్ 28, (పీపుల్స్ న్యూస్) :** విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా సహకారం అందిస్తే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాలు లభిస్తాయని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన 44వ తెలంగాణ అండర్ 14 ఖో ఖో బాల-బాలికల అంతర్ జిల్లాల చాంపియన్షిప్-2025 పోటీలను టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కోకో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ లాంచనం గా ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన క్రీడాకారులు





మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థి విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడు తూ పటాన్చెరు నియోజకవర్గ కేంద్రాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విద్యార్థులకు క్రీడల పై ఆసక్తి పెంపొందించేలా నిరంతరం ఉచిత శిక్షణ, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీలకు సైతం అతిథ్యం అందించబోతున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న క్రీడోత్సవాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. జాతీయ, అంతర్జా తీయ పోటీలలో పాల్గొనే విధంగా క్రీడాకారుల శిక్షణ అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కోకో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి కిషన్, కార్యదర్శి శ్రీకాంత్, మైత్రి క్రికెట్ల అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు..





## ఆధార్‌కార్డుతో బర్త్ సర్టిఫికేట్స్ జారీని రద్దు చేసిన మహారాష్ట్ర, యూపీ సర్కార్లు



**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర సర్కార్లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. బర్త్ సర్టిఫికేట్ జారీ కోసం ఆధార్ కార్డులను ప్రూఫ్‌గా ఆమోదించబోమని ఆ రాష్ట్రాలు పేర్కొన్నాయి. ఆధార్ కార్డుకు బర్త్ సర్టిఫికేట్‌ను జోడించడం లేదని, దాన్ని జన్మ ధ్రువీకరణ పత్రంగా భావించడం లేదని యూపీ ప్లానింగ్ శాఖ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఆధార్ కార్డును జనన ధ్రువీకరణ పత్రంగా లేదా, డేట్ ఆఫ్ బర్త్‌కు ప్రూఫ్‌గా ఆమోదించడం లేదని ప్లానింగ్ శాఖ స్పెషల్ సెక్రటరీ అమిత్ సింగ్ బన్సాల్ తెలిపారు.మహారాష్ట్ర సర్కారు కూడా ఇలాంటి ఆదేశాలే జారీ చేసింది. బర్త్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు ఆధార్ కార్డును ఓ డాక్యుమెంట్‌గా ఆమోదించబోమని ప్రభుత్వం చెప్పింది. జనన, మరణ రిజిస్ట్రేషన్ సవరణ చట్టం 2023 తర్వాత ఆధార్ కార్డు ఆధారంగా నమోదు అయిన బర్త్ సర్టిఫికేట్లను రద్దు చేయనున్నట్లు మహారాష్ట్ర సర్కారు వెల్లడించింది. అక్రమంగా జరుగుతున్న నకిలీ జనన, మరణ ధ్రువపత్రాల జారీని అడ్డుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.ఆధార్ కార్డులతో అనుమానాస్పద రీతిలో జారీ చేసిన అన్ని సర్టిఫికేట్లను రద్దు చేస్తున్నట్లు మహారాష్ట్ర రెవన్యూ మంత్రి చంద్రశేఖర్ బావన్‌కులే తెలిపారు. ఇప్పటి వరకు నకిలీ జనన పత్రాలు జారీ చేసిన ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

## డబ్బు, గిఫ్ట్‌లతో వశపర్చుకుని




**లక్నో:** ఒక వృద్ధ జంట ఆస్తిపై లాయర్ కన్నువేశాడు. వారి మూడు షాపులను మోసపూరితంగా స్వాధీనం చేసుకుని అమ్మేశాడు. తనపై ఫిర్యాదు చేయడంతో వారి హత్యకు ప్లాన్ వేశాడు. డబ్బు, బహుమతులను ఎర వేసి కుమారులతోనే వారి తల్లిదండ్రులను హత్య చేయించాడు. ఉత్తరప్రదేశ్‌లోని శ్రావస్తి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కంబా పోఖర్ గ్రామానికి చెందిన 80 ఏళ్ల రోషన్ ఖాన్, 60 ఏళ్ల వాసీలా భార్యాభర్తలు. రోషన్ ఖాన్‌కు మొదటి వివాహం ద్వారా హసీబ్ ఖాన్, నసీబ్ ఖాన్‌తోపాటు భార్య వసీలా మొదటి వివాహం ద్వారా ముసిబ్ ఖాన్‌తో కలిపి ముగ్గురు కుమారులున్నారు.కాగా, రోషన్ ఖాన్‌కు ఇకౌనా ప్రాంతంలో మూడు షాపులున్నాయి. ఆగస్టులో డీడ్ ద్వారా ఆ షాపులను భార్య వాసీలాకు బదిలీ చేశాడు. అయితే డీడ్ పనులు చూసిన న్యాయవాది ప్రభాకర్ త్రిపాఠి అలియాస్ రింకు ఆ షాపులను కాజేసేందుకు కుట్రపన్నాడు. అదే రోజున వాసీలాకు రూ.10 లక్షల చెక్కు చూపించి నకిలీ సేల్ డీడ్‌పై సంతకం చేయించాడు. వాటిని స్వాధీనం చేసుకున్న అతడు మరో వ్యక్తికి రూ.80 లక్షలకు విక్రయించాడు.మరోవైపు న్యాయవాది ప్రభాకర్ త్రిపాఠి మోసాన్ని వాసీలా గ్రహించింది. ఆ సేల్ డీడ్ రద్దు చేయాలని కోరుతూ జిల్లా కోర్టు, హైకోర్టులో పిటిషన్లు వేసింది. అలాగే ఆ లాయర్ మోసంపై ఇకౌనా పోలీస్ స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకునేందుకు న్యాయవాది ప్రభాకర్ కుట్ర పన్నాడు. డబ్బు, గిఫ్ట్‌లతో ఆ వృద్ధ జంట ముగ్గురు కుమారులను ఆకట్టుకున్నాడు. తల్లిదండ్రులను హత్య చేస్తే ఒక కుమారుడికి బైక్, రూ.10 లక్షల డబ్బు, ఇతర కుమారులకు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చాడు.కాగా, లాయర్ ప్రభాకర్ త్రిపాఠికి వశమైన ముగ్గురు కుమారులు తమ తల్లిదండ్రులైన రోషన్ ఖాన్, వసీలాను హత్య చేశారు. నవంబర్ 22 అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్రిస్తున్న తల్లిదండ్రుల గొంతునొక్కి చంపారు.

## అయ్యప్ప భక్తులకు శుభవార్త
## ఇరుముడితో విమాన ప్రయాణానికి అనుమతి



శబరిమల: భారత పౌరవిమానయాన శాఖ విమానాల్లో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తుల కు శుభవార్త చెప్పింది. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పౌర విమానయాన శాఖ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అయ్యప్ప స్వాములు ఇరుముడి తో ప్రయాణం చేయడానికి అనుమతి ఇచ్చింది.శబరిమల దర్శనానికి వెళ్లే అయ్యప్ప స్వాములు విమాన ప్రయాణం సమయంలో తమ పవిత్ర ఇరుముడిని (కొబ్బరికాయతో సహా) ఇప్పుడు చేతి సామానుగా తమతో పాటు తీసుకెళ్లే విధంగా ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటన విడుదల చేశారు.ఇప్పటివరకు అమలులో ఉన్న భద్రతా నియమావళి ప్రకారం ఇరుముడిని తప్పనిసరిగా చెక్-ఇన్ లగేజీగా పంపాల్సిరావడం వల్ల భక్తులు కొంత అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై తీవ్రంగా దృష్టి సారించిన రామ్మోహన్ నాయుడు.. విమాన ప్రయాణంలో అయ్యప్ప స్వాముల కోసం ప్రత్యేక మినహాయింపు అమలు చేయాలని నిర్ణయించారు.ఈ ప్రత్యేక సడలింపు ఈ రోజు నుంచి జనవరి 20 వరకు దేశవ్యాప్తంగా వర్తిస్తుందని మంత్రి తెలిపారు. ఈ కాలంలో శబరిమల యాత్రకు వెళ్లే భక్తులు, ఎయిర్‌పోర్టు భద్రతా తనిఖీలను పూర్తిచేసిన అనంతరం, తమ ఇరుముడిని చేతి సామానుగా విమానంలో తమతో పాటు తీసుకెళ్లవచ్చని చెప్పారు. అయితే భక్తులందరూ ఎయిర్‌పోర్టు భద్రతా సిబ్బందికి పూర్తిగా సహకరించాలని సూచించారు.

## హాంగ్‌కాంగ్ అగ్నిప్రమాదంలో 128కి చేరిన మృతుల సంఖ్య



**హాంగ్‌కాంగ్:** హాంగ్ కాంగ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 128కి చేరుకున్నది. ఆ టవర్స్‌లో మరికొంత మంది మృతదేహాలను అధికారులు గుర్తించారు. టవర్స్ వద్ద బాధితుల కోసం గాలింపు కొనసాగుతున్నదని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు భద్రతా కార్యదర్శి క్రిస్ టాంగ్ తెలిపారు. వాంగ్ పుక్ కోర్టు కాంప్లెక్స్‌లో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించింది. శుక్రవారం ఉదయం ఆ మంటల్ని ఆర్పేశారు. ఈ ప్రమాదంలో సుమారు 79 మంది గాయపడినట్లు తెలుస్తోంది. అయితే మరణించిన వారిలో ఇంకా 89 మంది మృతదేహాలను గుర్తించలేదని అధికారులు చెప్పారు.అగ్నిమాదం జరగ డానికి కారణాలను అన్వేషిస్తున్నారు. అయితే లోయర్ లెవల్‌లో మొదలైన మంటలు.. ఆ తర్వాత పై అంతస్తులకు పాకినట్లు అధికారులు పేర్కొన్నారు. కానీ దేని వల్ల ప్రమాదం జరిగిందన్న విష యం ఇంకా తెలియలేదన్నారు. ఈ కేసులో విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు చెప్పారు. పూర్తిగా వ్యాపించిన సమయంలో.. ఆ టవర్స్ వద్ద 500 సెంటిగ్రేట్ టెంపరేచర్ ఉన్నట్లు తెలిపారు. ధాటికి అర్పిన ప్రదేశాల్లోనూ మళ్లీ మంటలు అంటుకున్నట్లు అగ్నిమాపక సిబ్బంది పేర్కొన్నది.

# పత్తి రైతులపై నిబంధనల కత్తి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు చిత్తవుతున్నారు. రైతులు ఆనందంగా తమ పంటలను అమ్ముకున్నా మన్న భరోసాలో లేరు. ధాన్యం ఏదైనా దైన్యంగానే గడుపుతున్నారు. ముఖ్యంగా తెల్లబంగారం పండిస్తున్న రైతులు తెల్లమొహం వేయాల్సి వస్తోంది. పత్తి కొనుగోలులో రైతులకు సిసిఐ నిబంధనలు తీవ్ర ప్రతిబంధకం గా మారాయి.అమెరికా టారిఫ్ యుద్ధం నేపథ్యంలో భారత రైతుల ప్రయోజనాలను ఎట్టిపరిస్థితుల్లో కాపాడి తీరుతానని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ పత్తిపై దిగుమతి సుంకాన్ని 11 శాతం నుంచి సున్నాకు తగ్గించడం రైతుకు చివరి శరాఘాతమైంది. దీని ఫలితంగా అమెరికా, బ్రెజిల్ నుంచి విదేశీ పత్తి వరదలా వచ్చిపడుతుంటే స్వదేశీ పత్తి ధర లేక వెలవెలబోతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కొనుగోళ్ల సమస్యపై పూర్తి అలసత్వం చూపుతున్నాయి. సీసీఐ రెండుసార్లు టెండర్లు పెడితే మిల్లుల యాజమాన్యాలు ఎగ్గొట్టాయి. దాంతో విధిలేక మూడోసారి పిలవాల్సి వచ్చింది. వీటన్నిటి ఫలితంగా సిరులు తెస్తుందనుకున్న తెల్ల బంగారం రైతుల నడ్డి విరుస్తోంది. ఆశలు కోల్పోయిన పత్తి రైతులు పంటలను తగులబెడుతున్నారు. అన్నిరకాలుగా ఆశలు అడుగంటడంతో పత్తి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సి వచ్చింది. ప్రైవేటు వ్యాపారుల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే ప్రేమలో లేశమైనా రైతుల మీద చూపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. పత్తి విక్రయానికి అనేక ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఇ-క్రాప్‌లో నమోదు నమోదై ఉండాలి. దీంతోపాటు రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద పేరు నమోదు చేసుకోవాలి. సిఎం యాప్, కపాస్ కిసాన్ యాప్‌లో పేర్లు నమోదు చేశాక సమీప కొనుగోలు కేంద్రంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకొని వెళ్లాలి. ఎనిమిది శాతం నుంచి 12 శాతం తేమ ఉంటే మూడు కేజీలు తరుగు



పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. 12 శాతం మించి తేమ ఉంటే కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల పత్తిని అమ్ముకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎకరాకు ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనాలన్న నిబంధన రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఎకరాకు గరిష్టంగా 12 నుంచి 15 క్వింటాళ్లు దిగుబడి వచ్చే అవకాశం ఉండగా, మొత్తం దిగుబడిలో సగం కొనుగోలు చేస్తే మిగతా పత్తి ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమ శాతం ఎనిమిది నుంచి 12 శాతం వరకు ఉన్నా కనీస మద్దతు ధర రూ.8,110 ఇవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. అంతే కంటే ఎక్కువగా తేమ శాతం ఉంటే కొనుగోలు చేయడం లేదు. ఆరబెట్టి తీసుకురావాలని అధికారులు తెగేసి చెప్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతోపాటు ప్రస్తుతం మంచు కురుస్తున్నందున 15 నుంచి 18 శాతం వరకు తేమ శాతం ఉన్నా అనుమతించాలని రైతులు కోరుతున్నారు. ఆరబెట్టుకునేందుకు తగిన స్థలం లేదని చెప్తున్నారు. పత్తి కొనుగోలుకు కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలనే నిబంధనను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇలా రైతన్నలను అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలతో మభ్య పెట్టడం తప్ప క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోవడం లేదు.. ఏ సాయం అందకపోయినా, సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని, ఆరుగాలం కష్టపడి పంట పండించి అమ్ముదామని మార్కెట్‌కు పోతే కొనేవారు కరువు. దీని ఫలితంగా అన్నదాతలు, మరీ ముఖ్యంగా పత్తి రైతులుచిత్తవుతున్నారు. మద్దతు ధర అస్థిరంగా ఉండటం, ప్రకటించిన ధర కూడా ఇవ్వకపోవడం రైతులపాలిట శాపంగా మారుతున్నది. ఇటు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి, అటు కేందప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి కారణంగా పత్తి రైతు పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యింది. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ అడుగడుగునా కొర్రీలు వేస్తున్నది. గతేడాది మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 కాగా రైతుకు దక్కింది రూ.5,500 మాత్రమే. అంటే రూ.2,000 కోత కింద పోయింది. ఈ ఏడాది మద్దతు ధర రూ.8,100కు పెంచినట్టు చెప్తున్నప్పటికీ రైతు చేతికి వచ్చేది రూ.6,000 మాత్రమే. సీసీఐ స్వయంగా మద్దతు ధర పూర్తిగా చెల్లించనప్పుడు ప్రైవేటు వ్యాపారి మాత్రం ఎలా చెల్లిస్తాడని రైతులు వాపోతున్నారు. గతంలో పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకల నివారణకు సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో పత్తి కొనుగోళ్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. టెండర్ల పక్రియకు బ్రేకులు పడి పత్తి రైతు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విలవిలలాడుతున్న పత్తి రైతుకు యాప్ రూపంలో మరో గండం వచ్చిపడింది. కపాస్ కిసాన్ యాప్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతామని సీసీఐ షరతు పెట్టింది. చాలామంది రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా రాష్ట్రమంతటా, ముఖ్యంగా పత్తిరైతులు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. దీంతో రిజిస్ట్రేషన్ నుంచి అమ్మకం దాకా సమస్యలు వెన్నాడాయి. యాప్ కనెక్ట్ కాకపోతే ప్రైవే టు వ్యాపారులే గతి అనే పరిస్థితి నెలకొన్నది. ఈలోగా వానలు, వరదలు ముంచెత్తడంతో పత్తిబేళ్లు తడిసి అసలుకే ఎసరు వస్తున్నది. ఇంకోవైపు ఎకరాకు సగటున 13 క్వింటాళ్లు కొంటామన్న సీసీఐ చివరి నిమిషంలో చెప్పాపెట్టకుండా ఎకరాకు 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతుల నెత్తిన పిడుగుపడింది. తేమ శాతం ఎక్కువగా ఉందనో, రంగు మారిందనో ఇష్టారాజ్యంగా ధర చెల్లిస్తున్నారు. ఇప్పుడు 12 శాతం ఉంటేనే నాసిరకం అంటూ ధర తగ్గిస్తున్నారు. పంట దిగుబడి సమయంలో, మార్కెట్‌కు తరలించే సమయంలో వర్షాలు, తుఫానులు రావడం తెలిసిందే. తద్వారా తేమశాతం కొంచెం పెరగడమూ సహజమే. ఈ నేపథ్యంలో రైతు పట్ల కనీస సానుభూతితో వ్యవహరించ కుండా కొర్రీలతో చుక్కలు చూపించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఇతర రాష్ట్రాల్లోనూ యాప్ కారణంగా పత్తి రైతులు యాతనలు పడ్డారు. పంజాబ్ రైతులైతే ఈ యాప్ తమకొద్దని తిరస్కరించారు. ఈ క్రమంలో దేశంలో పత్తి మార్కెట్ తీవ్రమైన కుదుపులు ఎదుర్కోవడం కారణంగా పత్తి పండింఏ రైతులకు శరాఘాతంగా మారింది.

## థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసల నిషేధం

### • అధ్యక్షుడు ట్రంప్ మరో కీలక ప్రకటన

**వాషింగ్టన్,నవంబర్28:** అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో కాల్పుల ఘటన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పేద దేశాల నుంచి అగ్రరాజ్యానికి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తామని ప్రకటించారు. దీనిపై ఇప్పటికే అమెరికా యంత్రాంగం చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. మరోవైపు, వలసదారులకు అన్నిరకాల ప్రభుత్వ సబ్సిడీలు, ఫెడరల్ బెనిఫిట్స్‌ను కూడా నిలివేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అమెరికా సాంకేతికంగా ముందుకెళ్తున్నప్పటికీ.. మన ఇమిగ్రేషన్ విధానం ఆ ప్రయోజనాలను, చాలామంది జీవన పరిస్థితులను దెబ్బతీస్తోంది. అందుకే.. అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకునేందుకు వీలుగా.. థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. జో బైడెన్ ఆటోపెన్‌తో సంతకం చేసిన లక్షల మంది అక్రమ అడ్మిషన్లను రద్దు చేయనున్నట్లు తెలిపారు. అమెరికాకు ఆస్తి కాని లేదా మన దేశాన్ని ప్రేమించని వ్యక్తులను ఇక్కడి నుంచి పంపించేస్తాం. అమెరికాయేతర పౌరులందరికీ ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను నిలిపివేస్తాం అని అన్నారు. దేశ ప్రశాంతతకు భంగం కలిగించే, మన భద్రతకు ముప్పుగా మారే వారిని బహిష్కరిస్తాం. తిరోగమన వలస విధానంతోనే ఈ లక్ష్యాలను సాధించగలం అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. శ్వేత సౌధానికి రెండు బ్లాకుల దూరంలో బుధవారం మధ్యాహ్నం అమెరికా కాలమానం ప్రకారం కాల్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నేషనల్ గార్డ్‌కు చెందిన ఓ సభ్యురాలు ప్రాణాలు కోల్పోగా.. మరొకరు



గాయపడ్డారు. నిందితుడిని అఫ్గాన్‌కు చెందిన రెహ్మానుల్లా లకన్‌వాల్‌గా గుర్తించారు. సీఐఏ మద్దతు ఉన్న అఫ్గాన్ ప్రత్యేక సైనిక విభాగంలో అతడు కొన్నాళ్లు పనిచేసి అమెరికాకు వలస వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ వలసలపై తాజా నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు.. అఫ్గాన్‌తో సహా మరో 18 దేశాలకు చెందిన గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌ను అధికారులు సమీక్షించనున్నారు. పేద, అభివృద్ధి అంతగా లేని దేశాలను థర్డ్ వరల్డ్ కంట్రీస్‌గా పిలిచేవారు. దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని అనేక దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. ప్రస్తుతం వీటిని తక్కువ ఆదాయం కలిగిన దేశాలుగా పేర్కొంటున్నారు. దక్షిణ సూడాన్, సోమాలియా, నైగర్, బుర్కినా ఫాసో, బురుండి, అఏ÷-గానిస్థాన్, మడగాస్కర్, ఇథియోపియా, లైబీరియా, పాకిస్థాన్, సిరియా, ఉగాండా వంటి దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. దీంతో ఇప్పటికే అక్కడ నివాసం ఉంటున్న వారిని వెనక్కి పంపడం ఖాయమని తెలుస్తోంది

## ఢిల్లీ పేలుడు కేసులో ఎన్ఐఎ దర్యాప్తు ముమ్మరం

### అల్-ఫలా విశ్వవిద్యాలయానికి డాక్టర్ షాహిన్

### సీన్ రిక్రియేషన్‌తో మూలాలు గుర్తిచే యత్నం

**న్యూఢిల్లీ,నవంబర్28:** ఢిల్లీ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ దర్యాప్తు ముమ్మరం గా సాగుతోంది. అన్ని కోణాల్లో దర్యాప్తును విశ్లేషిస్తున్నారు. ఈ క్రమంలో ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో భాగస్వామి అయిన డాక్టర్ షాహిన్ ను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సీన్ రీక్రియేషన్ కోసం నిందితులతో సంబంధమున్న అల్-ఫలా విశ్వవిద్యాలయానికి తీసుకువెళ్లారు. ఫరీదాబాద్ మాడ్యూల్ తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఎన్ఐఏ అధికారులు డాక్టర్ షాహిన్ సహా ఏడుగురిని అరెస్టు చేశారు. తామంతా కలిసి దాదాపు రెండేళ్ల నుంచి అమ్మోనియం నైట్రేట్ వంటి పేలుడు పదార్థాలను సేకరిస్తున్నట్లు ఆమె అంగీకరించింది. వీటిని ఉపయోగించి పాక్‌కు చెందిన జైషే ఉగ్ర సంస్థ కోసం దేశవ్యాప్తంగా దాడులు చేసేందుకు సన్నాహాలు చేసినట్లు తెలిపింది. గురువారం విచారణలో భాగంగా డాక్టర్ షాహిన్ తన భార్య అని సహ నిందితుడు ముజమ్మిల్ షకీల్ పేర్కొన్నట్లు అధికారులు వెల్లడించారు. అల్-ఫలా యూనివర్సిటీ సమీపంలోని మతపరమైన ప్రదేశంలో వారి వివాహం జరిగినట్లు తెలిపాడన్నారు. ఉగ్రకుట్ర దర్యాప్తులో భాగంగా ఈ కేసులో అరెస్టు చేసిన ఏడుగురు నిందితులను లఖ్‌నవూ, కాన్పూర్, సహరన్‌పూర్, ఫరీదాబాద్, జమ్మూకశ్మీర్‌లకు తీసుకువెళ్లనున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో జైషే మహిళా బ్రిగేడ్‌ల ఏర్పాటుకు షాహిన్ ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు ఇప్పటికే గుర్తించడంతో అల్-ఫలాలోని ఇతర మహిళా వైద్యులను కూడా ఆమె ప్రభావితం చేసి ఉండొచ్చని అధికారులు



అనుమానిస్తున్నారు. యూనివర్సిటీలో ఎవరైనా ఉగ్ర మద్దతుదారులు ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని.. వారిని గుర్తించడానికి నిఘా వర్గాలు పని చేస్తున్నాయన్నారు. అల్-ఫలాలో దర్యాప్తు తర్వాత తదుపరి విచారణ కోసం షాహిన్‌ను లఖ్‌నవూ, కాన్పూర్‌లకు తీసుకువెళ్లను న్నారు.అనుమానితులకు ఆయా ప్రదేశాల్లోని వ్యక్తులతో ఉన్న పరిచయాలు, ఎవరెవరు వారికి సహకరించారు అనే విషయాలను తెలుసుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్‌తో మరికొందరు వైద్యులకు కూడా సంబంధాలు ఉండే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఉగ్ర మాడ్యూల్ ఆసుపత్రులు, క్లినిక్‌ల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోందని.. సహాయం కోసం విద్యావంతులైన వ్యక్తులను నియమించుకుంటున్నట్లు గుర్తించామన్నారు.

## సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం



### జనవరి 1న ఆయుధాలు వదిలి వస్తాం

### ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖ

**రాయపూర్,నవంబర్28:** మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర- మధ్యప్రదేశ్- ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు.

## సిసిఐ నిబంధనల మార్పు



### • రాష్ట్ర విజ్ఞప్తిపై స్పందించని కేంద్రం

**గుంటూరు,నవంబర్28:** పత్తి కొనుగోలుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూపొందించిన నిబంధనలు సడలించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ఇప్పటి వరకు సానుకూల స్పందన రాలేదు. కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వంలో కీలకంగా ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో రైతులకు సంబంధించి అనేక విజ్ఞప్తులు చేసినా ఫలితం కనిపించడం లేదు. ఈ ఏడాది మార్చిలోనే మిర్చి రైతులకు సాయం అందిస్తామని చెప్పిన కేంద్రం ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదు. ధరలు తగ్గి ఒక్కో రైతు సగటున రూ.లక్ష వరకు నష్టపోయారు. కానీ, ఇటీవల గుంటూరు వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాత్రం రాష్ట్రంలో మిర్చి రైతులను ఆదుకున్నామని గొప్పగా ప్రకటించారు. తాజాగా, రాష్ట్రంలో 11 మార్కెట్ కమిటీల పరిధిలో 64 జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలను సిసిఐ ప్రారంభించింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రాష్ట్రంలో 5.40 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. దాదాపు ఎనిమిది లక్షల క్వింటాళ్ల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు.సిసిఐ ద్వారా ఇప్పటి వరకు నాలుగు వేల మంది రైతుల నుంచి 90 వేల క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేశారు.

# సంక్రాంతి సంబరం.... ఏపీ పిల్లలకు తొమ్మిది రోజులు సెలవులు



**శెట్టూరు మండలం నవంబర్ 28** ఆంధ్రప్రదేశ్లోని పాఠశాల విద్యార్థులకు రాబోయే సంక్రాంతి పండుగ సీజన్లో శుభవార్త వినిపిస్తోంది. రాష్ట్ర విద్యాశాఖ ఉన్నత వర్గాల సమాచారం ప్రకారం వచ్చే ఏడాది జనవరి 10 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించే అవకాశం ఉంది. ఈ సెలవులతో విద్యార్థులు భోగి పండుగ నుంచి కనుమ వరకు పూర్తిగా ఆనందించొచ్చు. ఇప్పటివరకు వచ్చిన సమాచారం ప్రకారం ఈ తేదీలలో మార్పులు ఉండకపోవచ్చు అని తెలుస్తుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా 2026 జనవరి 13న భోగి పండుగ 14 మకర సంక్రాంతి 15న కనుమ పండుగ ఘనంగా జరగనున్నాయి. జనవరి 10వ తేదీ శనివారం కావడం 11న ఆదివారం రెండవ శనివారం సెలవు కావడంతో ఆదివారం తో కలిపి సెలవులు రావడంతో దాదాపు వారం రోజులు పైగా హాలిడేస్ రానున్నాయి. ఈ సెలవులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు వర్తించే అవకాశం ఉంది తిరిగి జనవరి 19న సోమవారం నుంచి పాఠశాలలు మళ్లీ సాధారణంగా ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఈ మేరకు ఇంకా అధికారకంగా ప్రకటన రాలేదు. త్వరలోనే విద్యాశాఖ అధికారులు జీవో జారీచేసి స్పష్టత ఇవ్వనున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి సెలవులు ఎక్కువగా ఉండడం పిల్లలకు ఎక్కువ ఆనందాన్ని నింపుతుంది. మరోవైపు పోరుగు రాష్ట్రం తెలంగాణలో మాత్రం సంక్రాంతి సెలవుల తేదీల్లో స్వల్ప మార్పులు రావచ్చని సమాచారం అక్కడ కూడా 8 – 9 రోజులు సెలవులు ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఖచ్చితమైన తేదీలు ఇంకా ఫైనల్ కాలేదు. రెండు రాష్ట్రాల విద్యార్థులు సంక్రాంతి సంబరానికి సిద్ధంగా ఉండటం గమనార్హం.

# మహాత్మునికి ఘన నివాళి భారతదేశపు తొలి మహాత్ముడు జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి





**ఏలూరు జిల్లా :** కార్యక్రమం స్థానిక చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగింది. కార్యక్రమమునకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ప్రిన్సిపల్ పి శ్రీనివాసరావు జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి , అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే గారు చేసిన కృషిని కొనియాడారు. ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డాక్టర్ సయ్యద్ మీర్ ఖాసిం పూలే గారి కున్న చైతన్యాన్ని వివరిస్తూ విద్యార్థులు ఆయన గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమ నిర్వాహకులలో ఒకరు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అయిన డాక్టర్ ఏ వెంకటేశ్వరరావు పూలే గారి జీవితం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని ఎలా ప్రభావితం చేసిందో సోదాహరణంగా వివరించారు. కార్యక్రమ ముఖ్య నిర్వాహకుడైన బి శ్రీనివాసరావు జ్యోతిరావు పూలే ఆధునిక భారతదేశంలో తొలి మహాత్ముడుగా ఎదిగిన క్రమాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు కూడా హాజరైనారు. వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శం, అణగారిన వర్గాలకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం.

**ఎమ్మెల్యే రోషన్ కుమార్.**



**ఏలూరు జిల్లా :** చింతలపూడి శాసనసభ్యుల వారి కార్యాలయం లో శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గారు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్య, మరియు సామాజిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అనిఆయన ఒక గొప్ప సామాజిక సంస్కర్త, సంఘ సేవకుడు, తత్వవేత్త మరియు రచయితనిఆయన చేసిన అపారమైన సేవలకు ప్రజలు ఆయనకు 'మహాత్మా' అనే బిరుదుని ఇచ్చారు అని తెలియజేసారు, అందరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులతో పాటు చింతలపూడి మండల పార్టీ అధ్యక్షులు చింతం విష్ణుమూర్తి తదితరులు పాల్గొనారు.

# స్కూల్ బస్సులను తనిఖీ చేసిన రవాణా శాఖ..

**రాయదుర్గం నవంబర్ 28:** ప్రభుత్వ ఆదేశాల మేర రవాణాశాఖ స్కూల్ బస్సు వాహనాల తనిఖీ ప్రారంభమైనది ఈ కార్యక్రమము 28-11-2025 నుండి 04-12-2025 వరకు జరుగును ఈ తనిఖీల భాగంగా వాహనాలకు బిగించబడిన ఫైర్ అలారం సిస్టమ్స్ మరియు ఫైర్ ఎక్సటింగిశేర్ మరియు ఎమర్జెన్సీ ఎగ్జిట్ తనిఖీ చెయ్యడం జరుగుతుంది. అంతే కాకుండా స్కూల్ బస్సు వాహన డ్రైవర్ల లైసెన్సు మరియు వాటికీ బిగించిన స్పీడ్ గవర్నర్ పని విధానము తనిఖీ చేయబడును. అంతే కాకుండా బండికి సంబంధిచిన పూర్తి మెకానికల్ కండిషను తనిఖీ చేయబడును.

# టి ఎల్ ఎఫ్ కు కర్లపాటి ట్రస్ట్ వితరణ





**ఎన్టీఆర్ జిల్లా** జగయ్యపేట్ట పట్టణలో ని కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కర్లపాటి వెంకట నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల సమన్వయంతోనే అభివృద్ధి త్వరితగతిన సాధ్యపడుతుందని కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మెప్మా కార్యాలయంలో టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు శ్రీమతి నజీమోన్ విజ్ఞప్తి మేరకు రూపాయలు 6500 విలువైన ఒక ఇనుప బీరువాను టౌన్ లెవెల్ ఫెడరేషన్ కు అందజేశారు. ఈ సందర్భంగా కర్లపాటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి ఫోర్ లో భాగంగా ఈ వితరణను అందజేసినట్టు తెలిపారు. త్వరలో పట్టణ పరిధిలోని ఆసక్తి కలిగిన నిరుపేద మహిళలను గుర్తించి వారికి అవసరమైన శిక్షణను ఇచ్చి వ్యాపారవేత్తలుగా అభివృద్ధి పరచనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే తమ ట్రస్ట్ మెప్మాతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు.కగా ఈ కార్యక్రమంలో టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు నజీమూన్, ట్రస్ట్ ప్రతినిధి రాయపూడి వెంకటేశ్వరావు, సిఎంఎం కవిత, వెంకట్, ప్రసాద్, సలీం పలువురు ఆర్పీలు పాల్గొన్నారు.

# పాలస్తీనా ప్రజలకు మానవ హక్కులు వర్తించవా !

**(29 నవంబర్ "పాలస్తీనా ప్రజల పట్ల అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం" సందర్భంగా)**

29 నవంబర్ 1947 రోజు ఐరాస చేసిన పాలస్తీనా విభజనపై తీర్మానం ఆమోదించిన సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 29 నవంబర్ రోజు ప్రపంచ దేశాలు "పాలస్తీనా ప్రజల పట్ల అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం" పాటించాలని 1978లో సూచించింది.పాలస్తీనా భూభాగంపై చట్టవిరుద్ధమైన ఆక్రమణలను ముగించాలని కోరడంతో పాటు పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా నిలవాలని కోరడం అయినది. గత ఏడు దశాబ్దాలుగా పలు ప్రయత్నాలు జరిగినప్పటికీ మధ్యప్రాచ్యంలో శాశ్వత శాంతి అస్పష్టంగానే ఉన్నదని, తక్షణ పరిష్కారం జరగాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది. పాలస్తీనియన్ల హక్కుల కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. ఇజ్రాయిల్ దాడులతో గాజాలో నేడు మానవతా సంక్షోభం ఏర్పడింది.1947లో పాలస్తీనాను యూదు, అరబ్ దేశాలుగా విభజించాలనా ఐరాస ప్రతిపాదించింది. పాలస్తీనా స్వయం నిర్ణయాధికారం, హక్కుల పరిరక్షణ, న్యాయం, గౌరవం కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. 07 అక్టోబర్ 2023 రోజు హమాస్ దాడులతో ప్రారంభమైన ఇజ్రాయిల్ -పాలస్తీనా యుద్ధం నేడు తీవ్ర రూపం దాల్చి గాజును నేల మట్టం చేయడం, ప్రజలు దీనంగా ప్రాణాలను అరచేతుల్లా పెట్టుకొని వలసలు వెళ్లడం జరుగుతోంది. ఈ యుద్ధంలో దాదాపు 80 శాతం పాలస్తీనియన్ పౌరులు (మహిళలు, పిల్లలతో సహా) మరణించి ఉంటారని అంచనా వేస్తున్నారు. గత 25 మాసాలుగా జరుగుతున్న దాడులతో 72,500లకు పైగా (70,525 పాలస్తీనా పౌరులు, 2,109 ఇజ్రాయిల్ పౌరులు) ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగినట్లు స్పష్టం అవుతోంది. చనిపోయిన అభాగ్యుల్లో దాదాపు 33 శాతం మంది 18 ఏండ్ల లోపు వారే ఉండడం విచారకరం. దీనికి తోడుగా దాదాపు 2.3 మిలియన్ల వలసలు కూడా జరిగినట్లు తెలుస్తున్నది. వలసదారుల ఆకలి కేకలు వినే నాధుడే కరువైన దుస్థితి ఏర్పడింది. ఇజ్రాయిలీ బాంబు దాడులకు గాజా గజగజ వణుకుతోంది. శాశ్వత యుద్ధ విరమణ చర్యలు ముందుకు సాగడం లేదు. 2025 తొలి రోజుల్లో 32,000 మంది పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిల్ వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలో ఇంట్లోంచి గెంటేసి తిరిగి రాకుండా అడ్డుకట్ట వేయడం ప్రపంచం చూస్తూ నివ్వెరపోయిందే కాని ఏ సంస్థ లేదా దేశం కూడా అడ్డుపడలేదు.ఇజ్రాయిలీ ప్రధాని నేతన్యాహూ దాహానికి సమాధానం లేదు. ఇజ్రాయిలీ బాంబులకు విశ్రాంతి లేదు. పాలస్తీనా ప్రజలకు కంటి మీద కునుకు లేదు. గాజాలో నేల మట్టం కాని భవనాలు లేవు. వలసదారులకు ఆకలి తీర్చే హస్తాలు లేవు. మానవ హక్కుల పరిరక్షణ చర్యలు అసలే లేవు. ఇజ్రాయిల్ రక్త దాహం తీరడం లేదు. ప్రాణాలంటే లెక్కల లేదు. మానవత్వం మరణించింది. రాక్షస దాడులు ఆగడం లేదు. పాలస్తీనా నామరూపాలు లేకుండా పోయింది. శరనార్థులకు చేయూత నిచ్చెన చేతులను సహితం తెగకోసే దారుణాలు జరుగుతున్నాయి. ప్రాణాలున్న పాలస్తీనా ప్రజలు పలుచబడ్డారు. శవాల కుప్పలను చూసిన నాధుడే లేడు. ట్రంప్ మధ్యవర్తిత్వ మాటలకు అర్థాలు వేరుగా కనిపిస్తున్నాయి. కాల్పుల విరమణ వాగ్దానాలు క్షణాల్లో ఆవిరవుతున్నది. ప్రపంచ మానవాళి సంఘీభావంతో పాలస్తీనాకు ఒరిగిందేమీ లేదు. సానుభూతి వరదలు ఏరులై పారినా, పాలస్తీనా ప్రజలకు గుక్కెడు నీళ్లు కూడా అందడం లేదు. నేడు మానవాళి సంఘీభావ శక్తి ఇజ్రాయిల్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి. ఐరాస తన సత్తా చాటాలి. శాశ్వత శాంతి స్థాపనకు ఐరాసతో పాటు అగ్ర రాజ్యాలు కూడా నడుం బిగించాలని కోరుకుందాం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

# కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ కు నియామకమైన పల్లవోలు యగ్నేష్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు..!

**పీలేరు :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం ముడుపులు వేముల గ్రామం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, ప్రముఖ నాయకులు పల్లవోలు హేమ చంద్రారెడ్డి, పల్లవోలు లావణ్య దంపతుల కుమారుడు పల్లవోలు యగ్నేష్ రెడ్డి కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ అండర్ 12 కు ఎంపిక అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన తెలుగుదేశం పార్టీ పీలేరు పట్టణ అధ్యక్షుడు దలవాయి సురేష్ కుమార్ రెడ్డి అలియాస్ కంచి సూరి, సీనియర్ నాయకులు జయ చంద్రా రెడ్డి అలియాస్ జయన్న, టిడిపి యువ నాయకులు కోటపల్లి గుర్రం నరేష్ కుమార్ రెడ్డి, పద్మావతి నగర్ కటారి సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ పల్లవోలు యగ్నేష్ రెడ్డి కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ పోటీల్లో పాల్గొనడం, సంతోష దాయకమని, క్రికెట్ ఆటల పోటీల్లో పిన్న వయసులోనే ప్రతిభ కనబరుస్తూ రాణించాలని, అలాగే తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తూ అనేక విజయాలను సాధించే దిశగా ముందుకెళుతూ వారి ప్రోత్సాహంతో వారి కలను సాకారం చేస్తూ ఉన్నత శిఖరాలకు చేరాలని, కర్ణాటక రాష్ట్ర స్థాయిలోనే కాకుండా దేశంలోనే ఇండియన్ క్రికెట్ స్థాయికి ఎదగాలంటూ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రశంసలు కురిపిస్తూ దీవెనలు అందించారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

**ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 29** జగయ్యపేట పట్టణంలోని ఈరోజు అణగారినవర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం జగ్గయ్యపేట పట్టణంలోని విజయవాడ రోడ్డులో గల జ్యోతిరావ్ పూలే వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి స్థానిక వైయస్ఆర్ సీపీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎందరో మహ నీయుల పోరాట ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోగలి గామని, ఆ మహనీయుల్లో మహాత్మా జ్యోతి రావు పూలే ఆదర్శ ప్రాయుడని తెలిపారు అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని, ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు పూలే అని ప్రసంసించారు. చదువులతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన గొప్పవ్యక్తి జ్యోతిరావ్ పూలే అని తెలియజేశారు. మహిళలు, అట్టడుగువర్గాల ఆత్మ గౌరవ పోరాటానికి విద్యనే ఆయుధంగా అందించిన పూలే





ఆశయసాధనకి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు, సీనియర్ నాయకులు.జిల్లా. బిసి సెల్ ఉపాధ్యక్షులు చేని రాంబాబు లహెూరి బద్దు నాయక్, జిల్లా రైతు విభాగ కార్యవర్గ సభ్యులు మోరే దుర్గప్రసాద్, నియోజకవర్గ ఎంప్లాయిస్ విభాగ అధ్యక్షులు దర్శి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఎస్టీ సెల్ విభాగ అధ్యక్షులు బాణావత్ రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, పట్టణ కార్మిక విభాగ అధ్యక్షులు ఊస సురేష్, పట్టణ మున్సిపల్ విభాగ అధ్యక్షులు అన్నేపాక మురళి, పట్టణ 3, 11, 17, 24, 31 వార్డుల అధ్యక్షులు వేల్పుల ప్రసాద్, షేక్ ఖాదర్, సుంకర కేశవ, గుంజ రోశయ్య,మన్నే అప్పారావు మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తమ్మిశెట్టి సోమయ్య, దారెల్లి రాజు, ఆదవత్ గోవింద్, మారిశెట్టి అనిల్ కూమార్, కాలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# రైతన్నా మీకోసం'లో చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్

**ఏలూరు జిల్లా :** చింతలపూడి నియోజకవర్గంలో సాగు భూమి కలిగి ఉన్న భూ యజమాని రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 14వేలు, పీఎం కిసాన్ పథకం కింద ప్రభుత్వం రూ. 6వేలు మొత్తం సంవత్సరానికి రూ. 20వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పర్యటించారు ముందుగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు అనంతరం పంట పొలాలతో పాటు ఇంటింటికీ వెళ్లి రైతులను కలుసు కున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మంజూరు చేసిన అన్నదాత సుఖీభవ పథకం, వ్యవసాయంలో పంచ సూత్రాలు, వాటి ఆవశ్యకతను వివరించారు. నీటి భద్రతతో సమర్ధవంతమైన నీటి నిర్వహణ బిందు సేద్యానికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. మార్కెట్లో దేనికి డిమాండ్ ఉందో,





ఏ పంట వేస్తే ఎక్కువ ధర వస్తుందో ఆ పంటల సాగుకు ప్రోత్సాహం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, భూసార పరీక్షల ద్వారా సాగులో విప్లవం, పండించిన పంటకు అదనపు విలువలు జోడించి లాభాలను పెంచడం, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పంచ సూత్రాలను రైతులకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ వివరించారు. రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పరికరాలను ఇప్పటివరకు ఎన్నో అందించామని త్వరలో ఇంకా అందించబోతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతోపాటు వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన శ్రీవారి భక్తుడు వైవి సుబ్బారెడ్డి ....

**ఎన్టీఆర్ జిల్లా** విజయవాడ డివిజన్ పరిధిలోని ఈరోజు న విజయవాడ సిట్ కార్యాలయానికి విచ్చేసిన అనంతరం తాడేపల్లిలోని వారి నివాసంలో రాజ్యసభ సభ్యులు టిటిడి మాజీ చైర్మన్ శ్రీ వై వి సుబ్బారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన తోలేటి శ్రీకాంత్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేతివృత్తుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు....ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కల్తీ నెయ్యి పేరుతో కూటమి ప్రభుత్వం నిజమైన శ్రీవారి భక్తుడు వైవి సుబ్బారెడ్డి పైన ఆరోపణలు నిందలు వేయటం చాలా బాధాకరం ఉదయం గోపూజతో దినచర్య ప్రారంభించే వైవి సుబ్బారెడ్డి దంపతులు నిరంతరం భక్తి మార్గంలో ఉండే వైవి సుబ్బారెడ్డి పై ఇటువంటి ఆరోపణలు చేసి వారిని ఇబ్బందులు గురిచేయాలని చూడటం చాలా దారుణం రెండుసార్లు టీటీడీ చైర్మన్ గా వచ్చిన అవకాశాన్ని ఆ దేవదేవుడు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఇచ్చినటువంటి అవకాశంగా భావించి హోదాతో కాకుండా సేవాభావంతో టీటీడీ అభివృద్ధికి నిరంతర కృషి చేసిన వైవి సుబ్బారెడ్డి పట్ల ఈరోజు కూటమి ప్రభుత్వం ప్రవర్తిస్తున్న తీరు చాలా దారుణం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రెండుసార్లు చైర్మన్గా





పనిచేసిన వై. వి సుబ్బారెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు ఇప్పటికీ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న శ్రీవాణి టికెట్లు గాని దేశవ్యాప్తంగా శ్రీవారి దేవాలయాలు నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుంది ఆయన హయాంలో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా భక్తులకు శ్రీవారి దర్శనం, సౌకర్యాలు అందించడంలో వారు ఎంతగానో సఫలీకృతమయ్యారు అటువంటి వారిపైన ఇటువంటి ఆరోపణలు చేసి ఇబ్బంది పెట్టడం చాలా దారుణం దీన్ని శ్రీవారి భక్తులే కాకుండా యావత్తు హిందూ భక్తులు అందరూ ఖండించాల్సిన టువంటి అవసరం ఉందని తెలిపారు నిజమైన శ్రీవారి భక్తున్ని ఇబ్బంది పెడుతున్నా వారు తప్పక తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు

# మహాత్మా జోతిరావు పూలే 135 వ వర్ధంతి: భారత సామాజిక ఉద్యమాల పితామహుడు.

. **ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 29** పెనుగంచిప్రోలు గ్రామంలో ని ఈరోజు న ఒక పత్రిక ప్రకటనలో విడుదల చేసిన రాష్ట్ర మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కూమారి ఎన్టీఆర్ జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు చేని రాంబాబు మాట్లాడుతూ భారతీయ సమాజంలో సమానత్వం, న్యాయం, విద్య, మానవ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరంగా పోరాడిన మహానుభావుల్లో మహాత్మా జోతిరావు గోవిందరావు పూలే (11 ఏప్రిల్ 1827 – 28 నవంబర్ 1890) ప్రత్యేక స్థానం పొందారు. అణచివేతకు గురైన వర్గాలు, మహిళలు, శూద్ర–తిశూద్రుల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు భారత చరిత్రలో సామాజిక పునర్వ్యవస్థీకరణకు బలమైన పునాది వేశారు. అణగారిన వర్గాల విద్యోద్యమానికి శ్రీకారం. 1848లో జోతిరావు పూలే, తన జీవిత భాగస్వామి సావిత్రిబాయి పూలేతో కలిసి పూణెలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారు. భారతదేశంలో మహిళలకు విద్యా హక్కుతో కూడిన ప్రాయోగిక ఉద్యమం ఇదే మొదటిసారి. తరువాత శూద్రులు, అతిశూద్రులు, కార్మికుల పిల్లల కోసం పలు పాఠశాలలు, రాత్రి బడులు, వితంతు శరణాలయాలు వంటి కార్యక్రమాలు చేపట్టారు. భారత మహిళా విద్యా చరిత్రలో సావిత్రిబాయి%–%జోతిరావు పూలే దంపతులను అగ్రగాములుగా నిలిపిన ఘనత ఇది. సత్యశోధక్ సమాజ్ %–% సమానత్వ దిక్సూచి. 1873లో పూలే 'సత్యశోధక్ సమాజ్'ను స్థాపించారు. ఈ సంస్థ:జన్మ ఆధారంగా ఉన్న అసమానతలను ప్రశ్నించింది. సామాజిక న్యాయ భావజాలాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చింది. కులపరమైన వివాహాల్లో పురోహితా ధారిత నియమాలను సవాలు చేసింది. 1880లో బొంబాయి హైకోర్టు సత్యశోధక్ సమాజ్ పద్ధతిలో జరిగిన వివాహాలు




చట్టబద్ధమని తీర్పు ఇవ్వడం పూలే ఉద్యమ విజయానికి చిహ్నం. సామాజిక దోపిడీపై ధైర్యవంతమైన ప్రతిఘటన. పూలే సమాజంలో వ్యాప్తి చెందిన వర్ణవ్యవస్థ, అస్పృశ్యత, మహిళల అణచివేత వంటి సమస్యలను తన రచనలు, ప్రసంగాల ద్వారా బహిరంగంగా విమర్శించారు. ఆయన రచించిన 'గులాం గిరి', 'శేతి ఆనీ కమటి' వంటి గ్రంథాలు భారత సామాజిక మేలుకోసం ఇప్పటికీ మార్గదర్శకాలు. "విద్యేనే మనిషిని స్వతంత్రుడిని చేస్తుంది" అనేది పూలే మాటల్లోని ముఖ్య సారాంశం. అంబేడ్కర్ – పూలే భావజాల అనుబంధం. డా. బి.ఆర్. అంబేడ్కర్ స్వయంగా జోతిరావు పూలేను తన గురువులలో ఒకరిగా పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ రచించిన 'శూద్రులు ఎవరు?' గ్రంథాన్ని పూలేకు అంకితం చేయడం ఈ బంధాన్ని మరింత స్పష్టంగా చూపుతుంది. పూలే ఉద్యమం భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆలోచనలకు సామాజిక పునాది వేసింది. 'మహాత్మా' బిరుదు -ప్రజల నుంచే వచ్చిన గౌరవం. 1888లో బొంబాయి లోని మాండ్వీ ప్రాంతంలో జరిగిన ప్రజాసభలో జోతిరావు పూలేకు "మహాత్మా" బిరుదును ప్రజలే ప్రకటించారు. ఇది ఆయన చేసిన సేవలకు సమాజం ఇచ్చిన అత్యున్నత గుర్తింపు.

పూలే – నేటి భారతానికి మార్గదర్శి.

జోతిరావు పూలే చూపిన సందేశం మూడు ప్రధాన అంశాలపై నిలుస్తుంది:

1. విద్యే విముక్తి.
2. మనిషి మనిషికి సమానం.
3. అణచివేతకు వ్యతిరేకంగా ఆలోచనా పోరాటం.

నేటి భారతదేశంలో చరిత్రను వక్రీకరించడం, అసమానత భావజాలం పెరగడం వంటి పరిస్థితుల్లో పూలే చూపిన మానవీయ%–%ప్రజాస్వామ్య విలువలు మరింత ప్రాసంగికంగా నిలుస్తున్నాయి. చదవాలి, చదివించాలి. సమాజం ముందుకు సాగాలంటే పూలే%–%అంబేద్కర్ చూపిన దారిలో పయనించాల్సిన అవసరం ఉంది. పూలే రచనలు, అంబేద్కర్ గ్రంథాలు, భారత సామాజిక ఉద్యమాల చరిత్రను అధ్యయనం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత. భారత సమాజాన్ని సమానత్వ దిశగా నడిపించిన మహానుభావుడు మహాత్మా జోతిరావు పూలే. ఆయన వర్ధంతి రోజున ఆయన సేవలను స్మరించుకోవడం అంటే కేవలం గౌరవం మాత్రమే కాదు– సమాజంలో న్యాయం, సమానత్వం, మానవతా భావాలను కాపాడేందుకు మనం తీసుకునే ప్రతిజ్ఞ కూడా. బహుజన హితాయ – బహుజన సుఖాయ. అన్నారు మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కూమారి ఎన్టీఆర్ జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు చేని రాంబాబు దంపతులు

# రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నాం.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**- రైతు సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.**
**- అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకంతో రైతుల కుటుంబాల్లో సంతోషం.**
**- ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు 20,000.**
**- "రైతన్నా..మీకోసం" కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**





**ఏలూరు, నవంబర్ 28. .** రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అన్నదాతల్లో అవగాహన కోసం "రైతన్నా.. మీకోసం" పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఏలూరు నియోజకవర్గం చొదిమెళ్ల గ్రామంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి పర్యటించారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును వివరిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాసిన లేఖలను ఎంపీ రైతులకు అందించారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలనే లక్ష్యంతో పోలవరం సహా అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే అన్ని ప్రాజెక్టులకు సకాలంలో నీరు విడుదల చేస్తున్నామని చెప్పారు. చిన్న, పెద్ద నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణ పనులన్నీ వేగంగా చేపట్టడంతోపాటు, డ్రిప్, స్ప్రింక్లర్ సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నామని, రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ– పిఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20,000 ఇస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే రెండు విడతల్లో రాష్ట్రంలోని 46,86,838 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 14 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఇది దేశంలోనే రికార్డు అని, మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయి సహాయం రైతులకు అందించిన ప్రభుత్వం లేదన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు జిల్లాలో పొగాకు రైతులు అదనంగా పండించిన వర్జీనియా పొగాకు కొనుగోలుకు తాను కేంద్రాన్ని ఒప్పించడం ద్వారా పొగాకు రైతులకు దాదాపు 120 కోట్లకు పైగా లబ్ది చేకూరిన విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల్లోనే సూపర్ సిక్స్ సహా హామీలన్నీ అమలు చేసి రికార్డు సృష్టించమన్నారు. ఈ విధంగా రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జిల్లాలో రైతులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి చేస్తున్న కృషిని వివరించే "రైతన్నా.. మీకోసం" కార్యక్రమంలో పాల్గొనటం, రైతులను ప్రత్యక్షంగా మాట్లాడటం సంతోషం కలిగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు చేయవలసిందిగా ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులను, రైతు సంఘాల నేతలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకి ఘనంగా నివాళులర్పించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ నాయకులు

**ఎన్టీఆర్ జిల్లా** విజయవాడ, విద్యాధరపురంలోని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయం నందు జిల్లా పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సూచనలతో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలేకి 139వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం కుల నిర్మూలన వ్యవస్థ కోసం కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయాలను అనుగుణంగా తీసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు కులాలు లేని సమాజం నిర్మూలన కోసం ప్రస్తుత ఆధునిక సమాజంలో కృషి చేస్తున్నారని వెల్లడించారు. దేశంలోనే బాలికల విద్య కొరకు మొట్టమొదటిసారిగా ఆలోచించి వారి కోసం తొలి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసిన ఏకైక వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా ఉందన్నారు. బాలికలు మహిళల విద్యకు ప్రాధాన్యత ఇచ్చి సమాజంలో





అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శులు అమ్మిశెట్టి వాసు, ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ మండలి రాజేష్, పీఏసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత, సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, జంచన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా సోషల్ జస్టిస్ కన్వీనర్ అజయ్ ఠాగూర్ వర్మ, కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, మాచవరం శ్రీ దాసాంజనేయ స్వామి చైర్మన్ సోడిశెట్టి కృష్ణ ప్రసాద్, తిరువూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జి మనుబోలు శ్రీనివాస్ రావు, నగర ఉపాధ్యక్షులు కామళ్ళ సోమనాథం, సెంట్రల్ ఆంధ్ర జోన్ కో కన్వీనర్ ఎస్ ఎల్ ఎన్ మూర్తి, గొల్లపూడి గ్రామ పార్టీ అధ్యక్షులు కటకం ధర్మారావు, రూరల్ మండలం నాయకులు నాంచారయ్య, కాట్రగడ్డ రాంబాబు, మరియు వీర మహిళలు, విజయవాడ జనసేన పార్టీ నగర కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన విజయ మహేష్ రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్ధిపై ప్రశంసలు

**పీలేరు, నవంబర్ 28:** తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు విజయ మహేష్ గురువారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఐటీ, పరిశ్రమలు మరియు సమాచార శాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర అభివృద్ధి పట్ల చూపిస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, "పీలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి నాయకత్వంలో పురోగతి పనులు వేగవంతమవుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలతో మమేకమై, కార్యకర్తలకు తోడుగా నిలుస్తూ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం ఆయన



నిరంతర కృషిగా కొనసాగుతోంది," అని పేర్కొన్నారు. అదేవిధంగా, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పునాది వేస్తూ నూతన పరిశ్రమలను రాష్ట్రానికి ఆహ్వానించడం ద్వారా పెట్టుబడులను పెద్ద ఎత్తున తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ శాతం 100 సఫలీకృతులయ్యారని ఆయన తెలిపారు. "లోకేష్ విజన్, పట్టుదల రాష్ట్రానికి కొత్త అవకాశాల ద్వారాలు తెరిచాయి. పరిశ్రమల ద్వారా భారీగా ఉద్యోగావకాశాలు సృష్టించబడుతున్నాయి," అని మహేష్ రాజా అభినందించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సేవలకు గుర్తింపుగా మంత్రి నారా లోకేష్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపినట్లు విజయం మహేష్ తెలిపారు.

## ఏలూరు ఎంపీ పుట్టమహేష్ కుమార్ను మర్యాదపూర్వకంగా కలిసిన రెండోసారి లింగపాలెం మర్యాదపూర్వకంగామండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన .లింగపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు.



**ఏలూరు జిల్లా 28:**ఏలూరు పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో అండ్ పార్లమెంటు సభ్యులు అండ్ యువ నాయకులు శ్రీ పుట్టా మహేష్ కుమార్ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

## రిసెప్షన్ వేడులో పాల్గొన్నా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు





**జగ్గయ్యపేట నియోజకవర్గం నవంబర్ 29:**జగయ్యపేట. మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామం గండ్రాయి రోడ్ గొట్టేముక్కల సైదారెడ్డి పొలం నందు షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన సోమోజు రామనాథం–నాగమణి కుమారుడు ప్రణయ్ తేజ్ వివాహం సందర్భంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కాకనపోయిన నాగరాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, మండల కార్యదర్శి గడ్డం రామకృష్ణ,పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్న కుమార్, పెద్దిరెడ్డి నరసింహస్వామి, చలమల రామారావు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జరిగినది



**తాడపత్రి నవంబర్ 28** గారి వర్ధంతి ఘనంగా జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీ ఆదినారాయణ మాదిగ అనంతపురం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు తాడిపత్రి నియోజకవర్గం ఇన్చార్జి చింతా పురుషోత్తం మండల సిపిఐ కార్యదర్శి హాజరై వారు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్య అవకాశం కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే గారి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఇవే మా ఘన నివాళులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు సత్యసాయి వాటర్ ట్యాంక్ శ్రీనివాసులు ఆటో యూనియన్ నాయకులు నారాయణస్వామి నాయి బ్రాహ్మణ సంఘం ఏరినగప్ప రిటైర్డ్ పోస్ట్మాన్ ఆంజనేయులు వాల్మీకి సంఘం చంద్రశేఖర్ గబ్బునూనె ఆదినారాయణ మల్లు గళ్ళ చిదంబరి మక్కేవాలి లింగం నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు జై మహాజన జై మహాత్మ జ్యోతిరావు పూలే జై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జై బాబు జగజీవరావు జై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

## మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి ఘనంగా నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో



**ఎన్టీఆర్ జిల్లా** జగయ్యపేట పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి ఘనంగా నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తూమాటి కృష్ణమాచార్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్త్రీల విద్య కోసం ఆనాటి అగ్రవర్ణాలను ఎదిరించి బడుగు బలహీన వర్గాలను చైతన్య పరిచారని ముందు తరాల వారికి ఆయన గురించి తెలియాలంటే ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పాటంగా చేర్చాలని బీసీ లందరూ ఏకతాటిపై కొచ్చి ఆయన చూపిన బాటలో నడవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తూమాటి కృష్ణమాచారి దేవరకొండ శీను రిటైర్డ్ ఎమ్మార్వో బోజరాజు ఊదా అంటి వాసు సత్య శ్రీనివాస్ మెటికల్ ఆంజనేయులు టి రాజు కంభం వెంకట్ గోనెల పద్మావతి పోలంపల్లి రాధా నరసింహారావు పచ్చిపాల నాగేశ్వరావు బ్రహ్మం తదితరులు

## ఉపాధి శ్రామికులను భయాందోళన కు చేసిన త్రాచు





**అల్లూరి జిల్లా** అడ్డతీగల మండలం ఎల్లవరం పంచాయతీ నాయుడు పాకల గ్రామంలో నూకన్న చెరువు వద్ద ఉపాధి సాములు శ్రామికులు చెరువు పని చేస్తుండగా ఉపాధి శ్రామికుడు గుణపం తగిలి, భూమి నెలలలో దాగి ఉన్న తెల్ల తాసు బయటకు వచ్చింది. దీనిని చూసి ఉపాధి శ్రామికులు భయందాలను చెందారు. ఆ తరువాత ఆ త్రాచును కొట్టి చంపేశారు.

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సహకార పశు సంవర్తక శాఖ మంత్రి అచ్చయ్య నాయుడు కలిసిన ఏఎంసి చైర్మన్ జంగాల శివరాం





**మదనపల్లి :**విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయం సహకార శాఖ పశుసంవర్తకశాఖ డైరీ డెవలప్మెంట్ మరియు మత్యశాఖ మాత్యులు కింజారపు అచ్చేన్నాయుడు గారిని మదనపల్లి ఏఎంసి చైర్మన్ జంగాల శివరాం మరియు జనసేన నాయకులు పెనుకొండ హరినాథ్ మర్యాద పూర్వకంగా కలసి మదనపల్లి టమోటో డివప్మెంట్ మార్కెట్ యార్డ్ డెవలప్మెంట్ గురుంచి. వర్షం వచ్చినప్పుడు ఇంటర్నల్ డ్రైన్స్ లేనందువలన వర్షం నీరు పోవటకు పెద్ద డ్రైన్స్ మరియు మహిళలు కీ సపరేట్ గా బాత్రూమ్స్ మరియు సోలార్ లైటింగ్ ఇంకా ఎన్నో విషయాలు చర్చిందం ఒకసారి టమోట మార్కెట్ యార్డ్ ని విజిట్ చేయమని కోరడమైనది

## బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు





**సూర్యాపేట్** సూర్యాపేట పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర యాక్టివా టూవీలర్ వాహనం యూటర్న్ తీసుకుంటున్న సమయంలో మరో టూ వీలర్ వాహనము TS 10 L 9510 వేగంగా వచ్చి ఢీకొట్టడంతో యాక్టివా వాహనం నడుపుతున్న ఉల్లి రాజయ్య 70 వయసు గల వ్యక్తి ఎడమ కాలుకు తీవ్ర గాయం అవడంతో రక్తపు మడుగులో పడి ఉన్న రాజయ్యను ప్రైవేట్ ఆస్పత్రికి చేర్పించగా చికిత్స నిర్వహిస్తున్నారు, ట్రాఫిక్ కానిస్టేబుల్ పర్యవేక్షణలో కేసు విచారణలో ఉందని తెలియజేశారు, రాజయ్యను ఆస్పత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు,

## మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి ఘనంగా నిర్వహించారు



**సూర్యాపేట** శుక్రవారము, సాయంత్రం సూర్యాపేట పట్టణ,జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద 'సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్ర మండలి"ఆధ్వర్యంలో "మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి" ఘణంగా నిర్వహించ బడింది.తొలుత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, శ్రద్ధాంజలి ఘటించి, జోహార్లు అర్పించి, ఆయన ఆశయ సాధనకు ప్రతిజ్ఞ చేశారు.నిమ్న జాతుల జ్ఞాన జ్యోతి, శతాబ్దాలక్రితమే అక్షర ఆయుధం చేపట్టి, విధ్య లేనిదే వివేకం లేదు,వివేకం లేనిదేవిలువల్లేవు,విలువల్లేనిదే వికాసం లేదు,విధ్య అంటే చీకటి నుండి వెలుగుకు ప్రయాణమని చాటి చెప్పిన మహోన్నత త్యాగశీలి జ్యోతిబా పూలే జీవితంపై అధ్యక్షుడు నల్లగుంట్ల అయోధ్య, ప్రధాన కార్యదర్శి, బయ్యా మల్లికార్జున్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నల్లపాటి అప్పారావ్, కార్యదర్శులు షేక్ సైదులు,తన్నీరు యాదగిరి, గీసారాంచందర్ మరియు చంద్రమౌళి,గునగంటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకులాలకు పెండింగ్ బిల్స్ 11కోట్ల 32 లక్షలు విడుదల



**(ఎల్ బినగర్ ) నవంబర్ 28** సాంఘిక సంక్షేమ గురుకులాలకు 11 కోట్ల 32 లక్షలు పెండింగ్ బిల్స్ చెల్లించినదుకు మంత్రివర్యులు సాంఘిక సంక్షేమశాఖ అడ్లూరి లక్ష్మన్ మరియు కార్య దర్శి కృష్ణాదిదత్య ఐ ఏ ఎస్ కు టిగారియా (తెలంగాణ గవర్నమెంట్ అల్ రెసిడెన్సియల్ ఇన్స్టిట్యూషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్) రాష్ట్ర బాధ్యుల పక్షాన ఉపాధ్యాయుల పక్షాన మరియు విద్యార్థుల పక్షాన ధన్యవాదములు తెలుపుకున్నారు. సాంఘిక సంక్షేమ సమాఖ్య నిర్వహణలో కొత్త ఊపిరిని పోసిస్తూ శ్రీకృష్ణఆదిత్య ఐ ఏ ఎస్ బాధ్యతలు స్వీకరించిన రెండు నెలల్లోనే అమలు చేస్తున్న సంస్కరణలు ప్రతి స్థాయిలో హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అదేవిదంగా సెక్రటరీ హెడ్ ఆఫీస్ లో ముందుగానే ఈ ఫెయిలింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ జోనల్ ఆఫీసర్లు, జిల్లా కోఆర్డినేటర్లు మరియు ప్రిన్సిపాల్స్ ప్రమోషన్ అంశాల పనులను వేగవంతం చేయడం అలాగే సాంఘిక సంక్షేమ గురుకుల పెండింగ్ బిల్లులను వేగవంతం చేయడం ఇటీవల టెండర్ పార్టీలకు విద్యార్థుల ఆహారానికి సంబదించిన బిల్లులు అలాగే ఉద్యోగులకు సంబందించిన అనేక బిల్లులను విడుదల చేసినందుకు ప్రభుత్వంపై గురుకుల ఉద్యోగస్థులు హర్షం వ్యక్తం చేశారు.త్వరలో అమలు కానున్న ఎఫ్ ఆర్ ఎస్ ( ఫేస్ రికాగనైసషన్ సిస్టమ్) వ్యవస్థను దృష్టిలో పెట్టుకొని టైంటబుల్ మార్పులు చేపట్టాలని టీచర్ల నైట్ స్టే డ్యూటీలను పునంపరిశీలించాలని టీగారియా రాష్ట్ర సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## గెలుపు లక్ష్యంగా పని చేయాలి

**పార్టీశ్రేణులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి దిశానిర్దేశం**



**మానకొండూరు నవంబర్/28 :** పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని మాన కొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.శుక్రవారం ఎల్ఎండీ కాలనీలో జరిగిన పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రచార కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించడం వంటి తదితర అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేస్తే గెలుపు సాధ్యమన్నారు.పట్టింపులకు పోకుండా పంచాయతీల్లో పట్టు సాధించడంపైననే దృష్టి సారించడమే కాకుండా ఆ దిశగా కృషి చేయాలని ఆయన కోరారు.పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులకు,కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి ఇంటింటా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్,గన్నేరవరం మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్,ముస్కు ఉపేందర్ రెడ్డి,పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాసరావు,శ్రీగిరి రంగారావు,గోపు మల్లారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి,మామిడి అనిల్ కుమార్,ఎస్.కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి,గోగూరి నర్సింహారెడ్డి,పోలు రాము,రమేశ్,మాతంగి అనిల్,బొడ్డు సునిల్,రవీందర్ రావు,శ్రీధర్ రెడ్డి,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,నాగిశెట్టి రాజయ్య,దూలం వీరస్వామి గౌడ్,ఒడ్నాల నర్సయ్య, కె.రాంప్రసాద్,బుర్ర

## శ్రీరామ్ సాగర్ రెండవ దశకు సూర్యాపేట జిల్లాకు .కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఎంపీ గారి పేరు నామకరణం చేయాలి

**ఎం సి పి ఐ యు కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న పిలుపు**

**సూర్యాపేట జిల్లా** సూర్యాపేట జల్లా కేంద్రంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు మోరపాక ఉగ్రయ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న హాజరైమాట్లాడుతూ అమరజీవి భీమిరెడ్డి నరసింహారెడ్డి గారు శ్రీరామ్ సాగర్ కాల్వ కోసం అనేక పోరాటాలు నిర్వహించి. అసెంబ్లీ పార్లమెంటులో ఆందోళన చేసి. ఆనాడు చంద్రబాబు నాయుడు. రాజశేఖర్ రెడ్డి. కిరణ్ కుమార్ రెడ్డి. హాయంలో ఆనాటి నీటిపారుదల శాఖ మంత్రులు. పొన్నాల లక్ష్మయ్య. కడియం శ్రీహరి. గార్లకు అనేకసార్లు ఉత్తరాలు రాసి 1996 మార్చి ఆరో తారీఖున మిర్యాలగూడ పార్లమెంట్ సభ్యులు భీమి రెడ్డి గారు చంద్రబాబు నాయుడుతో స్వయంగా దగ్గర ఉంది తిరుమలగిరి ప్రగతి నగర్ వద్ద శంకుస్థాపన చేయించిన



శ్రీరామ్ సాగర్ ప్రదాత భీమిరెడ్డి గారు అని వెంకన్న తెలిపారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ జిల్లాకు శ్రీరామ్ సాగర్ కాలువకు పేరు పెట్టేంత వరకు పోరాటాలు నిర్వహిస్తామని అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాలు జరిపి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి కాలువకు పేరు పెట్టేంత వరకు పోరాటం చేస్తామని అందుకు వామపక్ష పార్టీల నాయకులను అఖిలపక్ష పార్టీల నాయకులను ఆహ్వానించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని నజీర్ తెలిపారు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న మాట్లాడుతూ రైతులకు పండించిన పంట గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్నారని మొన్న వచ్చిన తుఫానులో అనేకమంది రైతులు నష్టపోయారని వారికి ఈనాటికి కూడా నష్టపరిహారం అందలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం రైతుల నడ్డి విడిచే విధంగా కార్మిక చట్టాలను మారుస్తూ రైతులను కార్మికులను కర్షకులను ఇబ్బందుల పాలు చేస్తూ న్నాడని మోడీ గద్దె దిగే వరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మోరపాక ఉగ్రయ్య నలుగురి రమేష్ బచ్చు కోటయ్య శ్రీ రామోజీ ఉమేష్ నక్క శ్రీనివాస్, లింగంపల్లి రాజు లింగంపల్లి ఓంకార్ కందుకూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి

**- కాంగ్రెస్ చేసిన మోసానికి ప్రజలే సమాధానం చెప్తారు**

**- తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా నవంబర్ 29 పరిగి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్, అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని తాండూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూర్ మండలం మల్కాపూర్, సంగెం కాలన్ సర్పంచ్ అభ్యర్థిగా కామిని మీనాక్షి అనిల్, నామినేషన్ కార్యక్రమానికి పైలట్ రోహిత్ రెడ్డి, హాజరై పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పైలెట్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేసిన మోసాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల



కార్డులను భద్రంగా ఉంచుకొని.. ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులకు చూపించి ప్రశ్నించె విదంగా ప్రజలకు వివరించాలి. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా.. కేసీఆర్ అప్పులు చేశారని అబద్ధాలు చెబుతూ కాంగ్రెస్ పాలకులు కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి దానికి పూర్తి బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు, చెప్పి అధికారం చేపట్టిన వంద



రోజుల్లో హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడేమో.. పైసలు లేవు అంటూ చేతులెత్తేయడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామాల్లో ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పబోతున్నారు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, రత్నాకర్, సునీల్ పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పరిగిలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**- నివాళులర్పించిన పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**పరిగి :** సంఘసంస్కర్త బడుగు వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపేందుకు జీవితాంతం కృషి చేసిన మహా నేత జ్యోతిరావు పూలే అని పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పరిగి మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....అవిభక్త భారతదేశంలో అంటరానితనం, అణచివేత, సామాజిక రుగ్మతలపై పోరుసల్పిన తొలి నాటి యోధుడు జ్యోతిరావు పూలే అని వారు అన్నారు. సామాజిక ప్రజాస్వామ్యం అనే నినాదాన్ని ఎలుగెత్తి చాటినటువంటి ప్రజాస్వామ్యం కోసం కలలుగన్న గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. ఆ మహానుభావుడి సేవా నిరతి, అణగారిన వర్గాల పట్ల ఆయనకున్న అవాజ్యమైన ప్రేమాభిమానాలను మననం చేసుకుంటూ ఆ మార్గదర్శికి ప్రణామాలు అర్పిస్తున్నట్లు తెలిపారు. శతాబ్దం కాలం నాడు



ఆచార వ్యవహారాలు, కుల వ్యవస్థతో కూడిన ఛాందస భావాలు తీవ్రంగా ఉండేవని, అటువంటి పరిస్థితులలో కాలానికి, సమాజానికి ఎదురెళ్లి సమాజంలో అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, ఐకమత్యం కోసం పాటుపడిన ధీశాలి పూలే అని అభిప్రాయపడ్డారు. ఆడబిడ్డలకు చదువు ఎంతో ముఖ్యమని నమ్మి వారి విద్యాభివృద్ధికి అహరహం శ్రమించిన గొప్ప సంస్కర్త, వితంతువుల బిడ్డలు అనాథలు కాకూడదని నమ్మి వారికి అండగా నిలబడిన నిస్వార్థ సేవకుడు అని కొనియాడారు. పూలు అమ్మే చిరు వ్యాపారిగా జీవితం ప్రారంభించి రచయితగా, తొలితరం స్వతంత్ర యోధునిగా, కార్మిక ఉద్యమ నేతగా, రైతు బాంధవునిగా ఆయన ప్రజాజీవితం అజరామరం అని అన్నారు. నేటి రాజకీయ పక్షాలు సైతం ఆయన చూపిన సామాజిక న్యాయం, సామాజిక ప్రభుత్వం అనే మార్గంలో పయనించడం ఆయన దార్శనికతకు, ముందు చూపునకు తార్కాణమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ భాస్కర్, బీసీ సంఘాల నాయకులు నాగేశ్, మాజీ కౌన్సిలర్లు తాహెర్ అలీ, జాక్ రవికుమార్, కృష్ణ, వార్ల రవి, మౌలానా, ముకుంద శేఖర్, సీనియర్ నాయకులు ఆకారపు రాజు, బషీర్, సేవ్య నాయక్, మీది గడ్డ శ్రీనివాస్, గౌస్ రాకేష్, వెంకటేష్, దుంపల్లి వెంకటేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్షణిక వేశానికి వెళ్లి పాలు కావద్దు ఎస్పీ నర్సింహం

**- క్షణికావేశానికి వెళ్లి కేసుల పాలుకావొద్దు.**

**- యువత ఆదర్శంగా ఉండాలి.**

**- ఎన్నికల సమయంలో కేసు నమోదు అయితే భవిష్యత్తులో సమస్యలు తప్పవు.**

**- ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.**

**కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**

**సూర్యాపేట** సర్పంచ్ ఎన్నికలు సందర్భంగా ఎన్నికల నియమావళి అమలులో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సమస్యాత్మక గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం రోజున సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్నకుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎమ్మార్వో కృష్ణ, ఎండివో రవి లతో కలిసి యర్కారం గ్రామంలో అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు, ఎన్నికలు సజావుగా సాగేలా ఎన్నికల సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో ప్రజలతో మాట్లాడి ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పౌరులు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి పోలీస్ శాఖ పూర్తి భద్రత, రక్షణ కల్పిస్తుంది, ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి అని తెలిపారు, ఎన్నికల నిర్వహణకు ఐదు అంచల పోలీసు భద్రత ఉంటుంది అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దని కోరారు, వర్గ విభేదాలకు పోయి గొడవలు పెట్టుకోవద్దని ప్రతి ఒక్కరు కలిసిమెలిసి సమన్వయంతో మెలగాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలుగా ఉన్న గ్రామాల యొక్క చరిత్ర మారాలని భవిష్యత్తులో ప్రశాంత గ్రామాలుగా పోలీస్ రికార్డులలో నమోదు కావాలని కోరారు. ప్రజల ఓట్లను ప్రభావితం చేసేలా డబ్బు, బహుమతులు, మద్యం, ఇతర ఉచితాలు పంపిణీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల రోజు ముందు 44 గంటల నిబంధనలను అమలులోకి వస్తాయని ఈ సమయంలో





అనుమానాస్పదంగా ప్రవర్తించకూడదని అన్నారు, ప్రచారాన్ని సమయపాలనతో చేయాలని అన్నారు. ఎన్నికల రోజున ఓటర్లు క్రమబద్ధతిలో ఎన్నికల బూతు వద్ద ఉండి వారి ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఫలితాలు వెలువడిన రోజు ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని అన్నారు. ఎన్నికల నిబంధనలను ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఎవరైనా అతి



ప్రవర్తనకు వెళ్ళినట్లయితే అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అక్రమ రవాణా నిరోధం కోసం 24 గంటలకు తనిఖీలు ఉంటాయి అన్నారు. అంతరాష్ట్ర చెక్ పోస్ట్ లలో పటిష్ఠ నిఘా ఉంచాం అన్నారు. ఆకస్మిక తనిఖీలకు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేశాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పీ ప్రసన్నకుమార్, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, స్థానిక ఎస్సైలు బాలు నాయక్, శ్రీకాంత్, సిబ్బంది అన్నారు

# కరీంనగర్ టు టీమిండియా.. ఇప్పుడు డబ్ల్యూపీఎల్ వేలంలో రూ.2.40కోట్లు



మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ మెగా వేలంలో సీనియర్లు కోట్లు కొల్లగొట్టారు. భారత ఆల్‌రౌండర్ దీప్తి శర్మ రూ.3.20 కోట్లతో రికార్డు నెలకొల్పగా.. వెటరన్ పేసర్ శిఖా పాండే సైతం భారీ ధర పలికింది. టీ20ల్లో అనుభవజ్ఞురాలైన ఈ స్పీడ్‌స్టర్ కోసం ఆర్సీబీ, యూపీ వారియర్స్ పోటీపడ్డాయి. కానీ, చివరకు యూపీ రూ.2.40 కోట్లు భారీ ధరకు కొనేసింది. 'ఓల్డ్ ఈజ్ గోల్డ్' అనే నానుడికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది శిఖా. ఇంతకూ ఈ మీడియం పేసర్ పుట్టింది మన కరీంనగర్‌లో. మరి.. కరీంనగర్ టు టీమిండియా ప్లేయర్‌గా తన ప్రయాణం ఎలా సాగిందో తెలుసా..?డబ్ల్యూపీఎల్ వేలంలో ఎవరూ ఊహించని విధంగా శిఖా పాండే భారీ ధర పలికింది. దీప్తి శర్మ తర్వాత అత్యధిక ప్రైజ్ పట్టేసిన భారత క్రికెటర్ ఆమెనే. ఈ మెగా టోర్నీలో మూడు సీజన్లు ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడిన శిఖా కోసం వేలంలో ఫ్రాంచైజీల మధ్య టగ్ ఆఫ్ వార్ నడిచింది. విదేశీ లీగ్స్(బిగ్‌బాష్ లీగ్, కరీబియన్ ప్రీమియర్ లీగ్, విమెన్స్ సూపర్ స్మాష్)లో ఆడుతూ మంచి ఫామ్‌లో ఉన్న ఆమెను చివరకు యూపీ వారియర్స్ రూ.2.40 కోట్లకు దక్కించుకుంది. నాలుగో సీజన్‌లో కొత్త జట్టుకు ఆడడంపై శిఖా సంతోషం వ్యక్తం చేసింది.'వేలం గురించి నిన్నటి నుంచి ఆసక్తిగా ఎదురుచూశా. అయితే.. ఏం జరిగితే అది జరుగుతుందని మనసుకు సర్ది చెప్పాను. గత మూడు సీజన్లు నేను చాలా కష్టపడ్డాను. ఇప్పుడు యూపీ వారియర్స్ ఫ్యామిలీలో చేరుతున్నందుకు సంతోషంగా ఉంది. కొత్తటీమ్‌కు ఆడనుండడం కచ్చితంగా సరికొత్త ఫీలింగ్. డబ్ల్యూపీఎల్‌లో మూడేళ్లు నాకు అవకాశం కల్పించిన ఢిల్లీ ఫ్రాంచైజీకి కృతజ్ఞతలు. ఇక యూపీలోని చాలామందితో నేను కలిసి ఆడాను. మేగ్ లానింగ్‌కు కెప్టెన్సీ ఇస్తారని అనుకుంటున్నా' అని 36 ఏళ్ల శిఖా చెప్పింది. డబ్ల్యూపీఎల్‌లో బౌలింగ్ రికార్డు విషయానికొస్తే ఊహించని విధంగా శిఖా పాండే భారీ ధర పలికింది. దీప్తి శర్మ తర్వాత ఆరో అత్యధిక వికెట్ టేకర్‌గా నిలిచింది శిఖా. మూడు సీజన్లలో ఢిల్లీ తరఫున 27 మ్యాచులు ఆడిన తను 30 వికెట్లు తీసింది.డ్రికి బదిలీ కావడంతో.కరీంనగర్‌లోని రామగుండంలో జన్మించిన శిఖా.. హిందీ టీచర్ తండ్రి సుభాష్ పాండే గోవాకు బదిలీ కావడంతో అక్కడే పెరిగింది. గోవా తరఫునే అంతరాష్ట్ర టోర్నీల్లో ఆడిన ఆమె.. ఆ తర్వాత కెప్టెన్‌గా ఎదిగింది. దేశవాళీలో మెరిసిన శిఖా 2014లో బంగ్లాదేశ్‌పై అరంగేట్రం చేసింది. తద్వారా గోవా నుంచి భారత జట్టుకు ఎంపికైన తొలి మహిళా క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పింది. తొమ్మిదేళ్లపాటు భారత క్రికెట్‌కు విశేష సేవలందించిందీ మీడియం పేసర్. రెండేళ్ల క్రితం చివరిసారి టీమిండియా జెర్సీ వేసుకున్న ఆమె ప్రస్తుతం ఫ్రాంచైజీ క్రికెట్‌లో రాణిస్తోంది. ఆటలోనే కాదు చదువులోనూ తను చురుకైన విద్యార్థి. గోవాలోనే ఇంజనీరింగ్ డిగ్రీ చదివిన శిఖా.. తర్వాత భారత వైమానిక దళంలోనూ కొన్నాళ్లు పనిచేసింది.

# గంభీర్ మార్పు ఉండదు!




హెడ్‌కోచ్‌కు మద్దతుగా బీసీసీఐ స్వదేశంలో రెండు వైట్‌వాష్‌లను ఎదుర్కొని తీవ్ర విమర్శల పాలవుతున్న టీమ్ఇండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్ విషయంలో బీసీసీఐ తక్షణ నిర్ణయాలేమీ తీసుకోవాలని అనుకోవడం లేదు. ప్రస్తుతం జట్టు సీనియర్ల సేవలను కోల్పోయి పరివర్తన దశలో ఉన్న నేపథ్యంలో అలాంటి సాహసాలేమీ చేయబోదని బోర్డు ప్రతినిధి ఒకరు తెలిపారు.దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఓటమి అనంతరం బీసీసీఐ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ.. 'ప్రస్తుత పరిస్థితుల్లో గంభీర్‌ను మార్చాలని మేం (బీసీసీఐ) భావించడం లేదు. అతడు జట్టును పునర్నిర్మిస్తున్నాడు. గౌతీ కాంట్రాక్టు 2027 వరల్డ్ కప్ దాకా ఉంది. దక్షిణాఫ్రికా సిరీస్ ముగిశాక జట్టు మేనేజ్‌మెంట్, సెలెక్టర్లతో సమావేశం ఉంటుంది' అని తెలిపాడు.ఇదిలాఉండగా భారత జట్టు ప్రదర్శనపై ఇంటాబయటా విమర్శలను ఎదుర్కొంటున్న గౌతీకి దిగ్గజ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, రవిచంద్రన్ అశ్విన్ మద్దతుగా నిలిచారు. జట్టులో కోచ్ పాత్ర చాలా పరిమితమని..మైదానంలో ఆడాల్సింది ఆటగాళ్లే అని, వాళ్లు విఫలమైతే గంభీర్‌ను టార్గెట్ చేయడం తగదన్నారు.-

# బుడ్డోడికి బంపర్ ఆఫర్ అండర్-19

## ఆసియా కప్‌లో చోటు కెప్టెన్‌గా 17 ఏళ్ల స్టార్

: భారత క్రికెట్ భవిష్యత్తుకు పునాది వేసే టోర్నమెంట్లలో ఒకటైన అండర్-19 ఆసియా కప్ కోసం టీమిండియా జట్టును ప్రకటించారు. యువ క్రికెట్‌లో ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా ఉన్న, 14 ఏళ్ల సంచలనం వైభవ్ సూర్యవంశీ ఈ జట్టులో స్థానం దక్కించుకున్నాడు. డిసెంబర్ 12 నుంచి 21 వరకు దుబాయ్‌లో జరగనున్న ఈ వన్డే టోర్నమెంట్, వచ్చే ఏడాది జరగబోయే అండర్-19 ప్రపంచకప్‌కు సన్నాహకంగా కూడా ఉపయోగపడుతుంది. అయితే జట్టులో అత్యంత ఆకర్షణ అయిన వైభవ్ సూర్యవంశీకి కాకుండా, 17 ఏళ్ల మరో యువ ఆటగాడికి కెప్టెన్సీ దక్కిందిబీసీసీఐ నవంబర్ 28, శుక్రవారం నాడు అండర్-19 ఆసియా కప్ 2025 కోసం భారత స్క్వాడ్‌ను ప్రకటించింది. ఈ టోర్నమెంట్‌కు 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేయగా, నలుగురిని స్టాండ్‌బైగా సెలక్ట్ చేశారు. ఈ జట్టులో అందరి దృష్టిని ఆకర్షించిన ఆటగాడు వైభవ్ సూర్యవంశీ.అయితే జట్టు పగ్గాలను 14 ఏళ్ల వైభవ్‌కు కాకుండా, జట్టులో సీనియర్‌గా ఉన్న 17 ఏళ్ల ఆయుష్ మాత్రేకు అప్పగించారు. ఈ ఏడాది జూలైలో ఇంగ్లాండ్ పర్యటనలో కూడా ఆయుష్ అండర్-19 జట్టుకు నాయకత్వం వహించాడు. వైస్ కెప్టెన్సీ బాధ్యతలను విహాన్ మల్హోత్రాకు అప్పగించారు.ఈ స్క్వాడ్‌లో అత్యంత ముఖ్యమైన ఆటగాడు ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ. గతంలో ఆసియా కప్ రైజింగ్ స్టార్ లాంటి టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన చేసిన వైభవ్, ఇప్పుడు అండర్-19 ఆసియా కప్‌లో తన సత్తా చాటడానికి సిద్ధమయ్యాడు. వైభవ్ ఈ టోర్నమెంట్‌లో కూడా ఓపెనర్‌గా బాధ్యతలు తీసుకుని, జట్టుకు వేగవంతమైన ఆరంభాన్ని ఇవ్వాలని చూస్తున్నాడు.గత ఇంగ్లాండ్ పర్యటనలో వైభవ్.. మెన్స్ యూత్ వన్డేలలో అతి చిన్న వయసులో సెంచరీ చేసిన బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు. కేవలం 52 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్న వైభవ్, ఆసియా కప్‌లోనూ అలాంటి అద్భుతాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.భారత అండర్-19 స్క్వాడ్‌ఆయుష్ మాత్రే(కెప్టెన్), విహాన్ మల్హోత్రా(వైస్-కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుండూ (వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్, యువరాజ్ గోహిల్, కనిష్క్ చౌహాన్, ఖిలన్ ఎ పటేల్, నమన్ పుష్పక్, డి దీపేష్, హెనిల్ పటేల్, కిషన్ కుమార్ సింగ్, ఉద్ధవ్ మోహన్




, ఐరాన్ జార్జ్, రాహుల్ కుమార్, హేమ్‌చుదేశన్ జె, బికె కిషోర్, ఆదిత్య రావత్భారత్ షెడ్యూల్, ప్రత్యర్థులు టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొంటాయి. భారత్, పాకిస్థాన్‌లు గ్రూప్ లో ఉన్నాయి.గ్రూప్ భారత్, పాకిస్థాన్, రెండు క్వాలిఫైయర్ జటుగ్రూప్ : శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఒక క్వాలిఫైయర్ జట్టు.

# ఈ పోస్టాఫీస్ పథకాల్లో డబ్బు డబుల్ మహిళలకు ప్రతినెల ఆదాయం




మన దేశంలో మహిళలు ఇప్పుడు ఆర్థిక విషయాలపై బాగా ఫోకస్ పెడుతున్నారు. మార్కెట్ రిస్క్ లేకుండా, ప్రభుత్వం హామీ ఇచ్చే పొదుపు పథకాలకు 2025లో డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలో అత్యంత సురక్షితమైన పోస్టాఫీస్ పథకాలు మహిళలకు బెస్ట్ ఆప్షన్‌గా నిలుస్తున్నాయి. పోస్టాఫీసు పథకాలపై వడ్డీ రేట్లు ప్రస్తుతం 7శాతం నుండి 8.2శాతం మధ్య ఉన్నాయి. అంతేకాకుండా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80%జ% కింద పన్ను మినహాయింపు అవకాశాలు కూడా ఉన్నాయి. సుకన్య సమృద్ధి యోజన: ఆడపిల్లల భవిష్యత్తు కోసం ఉద్దేశించిన ఈ పథకం, పోస్టాఫీస్ పథకాలలోకెల్లా అత్యధికంగా 8.2శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 10 ఏళ్ల లోపు బాలికల తల్లిదండ్రులు ఈ ఖాతాను తెరవవచ్చు. సంవత్సరానికి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడిపై పన్ను మినహాయింపు ఉంటుంది.సుకన్య సమృద్ధి యోజన: ఆడపిల్లల భవిష్యత్తు కోసం ఉద్దేశించిన ఈ పథకం, పోస్టాఫీస్ పథకాలలోకెల్లా అత్యధికంగా 8.2శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 10 ఏళ్ల లోపు బాలికల తల్లిదండ్రులు ఈ ఖాతాను తెరవవచ్చు. సంవత్సరానికి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడిపై పన్ను మినహాయింపు ఉంటుంది.మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్: ఇది మహిళలు లేదా బాలికల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన కేవలం రెండేళ్ల కాలపరిమితి పథకం. ఇది 7.5శాతం హామీ వడ్డీ రేటును అందించింది. అయితే ఈ పథకంలో మార్చి 31వరకు మాత్రమే పెట్టుబడులు స్వీకరించారు. అంతకుముందు పెట్టుబడి పెట్టిన మహిళలు గడువు ముగిసే వరకు రాబడిని పొందుతారు.మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్: ఇది మహిళలు లేదా బాలికల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన కేవలం రెండేళ్ల కాలపరిమితి పథకం. ఇది 7.5శాతం హామీ వడ్డీ రేటును అందించింది. అయితే ఈ పథకంలో మార్చి 31వరకు మాత్రమే పెట్టుబడులు స్వీకరించారు. అంతకుముందు పెట్టుబడి పెట్టిన మహిళలు గడువు ముగిసే వరకు రాబడిని పొందుతారు.మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్: ఇది మహిళలు లేదా బాలికల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన కేవలం రెండేళ్ల కాలపరిమితి పథకం. ఇది 7.5శాతం హామీ వడ్డీ రేటును అందించింది. అయితే ఈ పథకంలో మార్చి 31వరకు మాత్రమే పెట్టుబడులు స్వీకరించారు. అంతకుముందు పెట్టుబడి పెట్టిన మహిళలు గడువు ముగిసే వరకు రాబడిని పొందుతారు.మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్: ఇది మహిళలు లేదా బాలికల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన కేవలం రెండేళ్ల కాలపరిమితి పథకం. ఇది 7.5శాతం హామీ వడ్డీ రేటును అందించింది. అయితే ఈ పథకంలో మార్చి 31వరకు మాత్రమే పెట్టుబడులు స్వీకరించారు. అంతకుముందు పెట్టుబడి పెట్టిన మహిళలు గడువు ముగిసే వరకు రాబడిని పొందుతారు.జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం: ఇది ఉద్యోగ మహిళలు, చిన్న వ్యాపారస్తులకు అనువైన ఐదేళ్ల పథకం. ఇది 7.7శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఇందులో చక్రవడ్డీ కూడా లభిస్తుంది. సెక్షన్ 80%జ% కింద పన్ను ప్రయోజనం కూడా లభిస్తుంది.జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం: ఇది ఉద్యోగ మహిళలు, చిన్న వ్యాపారస్తులకు అనువైన ఐదేళ్ల పథకం. ఇది 7.7శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఇందులో చక్రవడ్డీ కూడా లభిస్తుంది. సెక్షన్ 80%జ% కింద పన్ను ప్రయోజనం కూడా లభిస్తుంది.పోస్టాఫీస్ నెలవారీ ఆదాయ పథకం: ప్రతి నెలా స్థిరంగా ఆదాయం కావాలనుకునే మహిళలు లేదా పదవీ విరమణ చేసిన వారికి ఇది చాలా మంచి పథకం. ఒకేసారి డబ్బు డిపాజిట్ చేయడం ద్వారా ఐదేళ్ల పాటు ప్రతి నెలా 7.4శాతం వడ్డీ రేటుతో స్థిర ఆదాయాన్ని పొందవచ్చు.పోస్టాఫీస్ నెలవారీ ఆదాయ పథకం ప్రతి నెలా స్థిరంగా ఆదాయం కావాలనుకునే మహిళలు లేదా పదవీ విరమణ చేసిన వారికి ఇది చాలా మంచి పథకం. ఒకేసారి డబ్బు డిపాజిట్ చేయడం ద్వారా ఐదేళ్ల పాటు ప్రతి నెలా 7.4శాతం వడ్డీ రేటుతో స్థిర ఆదాయాన్ని పొందవచ్చు.సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్: ఇది 60 ఏళ్లు పైబడిన సీనియర్ మహిళల కోసం ఈ పథకం తీసుకొచ్చారు. అత్యధికంగా 8.2శాతం వడ్డీ రేటును అందిస్తూ, ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీని చెల్లిస్తారు.సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్: ఇది 60 ఏళ్లు పైబడిన సీనియర్ మహిళల కోసం ఈ పథకం తీసుకొచ్చారు. అత్యధికంగా 8.2శాతం వడ్డీ రేటును అందిస్తూ, ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీని చెల్లిస్తారు.

# మళ్లీ రూ.1 లక్ష 30 వేలకు చేరువలో



మళ్లీ బంగారం ధరలకు రెక్కలొస్తున్నాయి. ధరలు తగ్గినట్లే తగ్గి దూసుకుపోతోంది. శుక్రవారం ఉదయం 10 గంటల సమయానికి అప్‌డేట్ అయిన ధరల ప్రకారం.. తులం బంగారంపై ఏకంగా 710 రూపాయలు పెరిగింది. అదే వెండి ధరపై 3 వేల రూపాయల వరకు పెరిగింది. వెండి ధర నిన్నటి నుంచి కిలోపై ఏకంగా 7 వేల రూపాయల వరకు ఎగబాకింది. నిన్న ఒక్క రోజు రూ.4000 పెరుగగా, ఇప్పుడు రూ.3000 పెరిగింది. ఇప్పుడు కిలో వెండి ధర రూ.1,83,000 వద్ద కొనసాగుతోంది. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,28,460 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,17,750 వద్ద ఉంది. ఇలా బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి ఒక్కసారిగా పెరిగింది.ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,28,460 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,17,750 వద్ద ఉంది. ఇలా బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి ఒక్కసారిగా పెరిగింది. భారతదేశంలో బంగారం ధరలు అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి. అంతర్జాతీయ బంగారం ధరలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే భారతదేశం దాదాపు అన్ని బంగారు అవసరాలను దిగుమతి చేసుకుంటుంది. ప్రపంచ మార్కెట్లో బంగారం ధర పెరిగినప్పుడు లేదా తగ్గినప్పుడు, అది భారత రేటును ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుంది. భారతదేశంలో బంగారం ధరలు అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి. అంతర్జాతీయ బంగారం ధరలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే భారతదేశం దాదాపు అన్ని బంగారు అవసరాలను దిగుమతి చేసుకుంటుంది. ప్రపంచ మార్కెట్లో బంగారం ధర అదనంగా డాలర్-రూపాయి మారకం రేటు, దిగుమతి సుంకాలు, , ఆభరణాల వ్యాపారుల తయారీ ఖర్చులు, స్థానిక డిమాండ్, సరఫరా కూడా ధరలను ప్రభావితం చేస్తాయి.అదనంగా డాలర్-రూపాయి మారకం రేటు, దిగుమతి సుంకాలు, , ఆభరణాల వ్యాపారుల తయారీ ఖర్చులు, స్థానిక డిమాండ్, సరఫరా కూడా ధరలను ప్రభావితం చేస్తాయి.రూపాయి బలహీనపడటం వల్ల బంగారం దిగుమతులు మరింత ఖరీదైనవి అవుతాయి. దీంతో దేశీయ ధరలు పెరుగుతాయి. వివాహాలు, పండుగ సీజన్లలో డిమాండ్ పెరగడం కూడా ధరల పెరుగుదలకు దోహదం చేస్తుంది.రూపాయి బలహీనపడటం వల్ల బంగారం దిగుమతులు మరింత ఖరీదైనవి అవుతాయి. దీంతో దేశీయ ధరలు పెరుగుతాయి. వివాహాలు, పండుగ డిమాండ్ పెరగడం కూడా ధరల పెరుగుదలకు దోహదం చేస్తుంది.

# కేవలం ఏడాదికి 20 రూపాయల ప్రీమియంతో 2 లక్షల బీమా




అధిక ప్రీమియం కారణంగా చాలా మంది బీమా తీసుకోలేరు. అటువంటి పరిస్థితిలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకం సామాన్య ప్రజలకు ఎంతో మేలు కలుగుతోంది. పేదలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చింది. వాటిలో ఒకటి ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (%ూమీదీ%). ఈ పథకం కింద పాలసీదారుడు రూ.2 లక్షల బీమా కవర్ పొందుతారు. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే వారు ఈ కవర్ కోసం ఖరీదైన ప్రీమియంలు చెల్లించాల్సిన అవసరం లేదు. బదులుగా వారు ప్రతి సంవత్సరం కేవలం రూ.20 మాత్రమే చెల్లించాలి. ఈ బీమా పథకం ప్రయోజనాన్ని ఎవరు? ఎలా పొందవచ్చో తెలుసుకుందాం.ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన సామాజిక భద్రతా పథకం. ఇది తక్కువ ఆదాయ ప్రజలకు ప్రమాద బీమా రక్షణను అందిస్తుంది. ఇది భారత ప్రభుత్వం పేదల కోసం ప్రారంభించిన బీమా పథకం. ఈ పథకం కింద ఎవరైనా ప్రమాదం కారణంగా మరణిస్తే లేదా అంగవైకల్యానికి గురైతే వారికి రూ.2 లక్షల వరకు కవరేజ్ లభిస్తుంది. ఈ పథకానికి వార్షిక ప్రీమియం రూ.20, అంటే నెలవారీ ఖర్చు రూ.2 కంటే తక్కువగా ఉంటుంది.ఇది కూడా చదవండి: 2026 : ఉద్యోగులు, విద్యార్థుల గుడ్‌న్యూస్.. వచ్చే ఏడాది భారీగా సెలవులు.. జాబితా విడుదలఈ పథకాన్ని ఏ వయసు వారు పొందవచ్చు?ప్రధాన్ మంత్రి సురక్ష బీమా యోజన లో చేరడానికి, వ్యక్తులు 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి.బా చేరడానికి, వ్యక్తుల్యంకు ఖాతా అవసరం:ఈ పథకానికి ఏదైనా బ్యాంకు లేదా పోస్టాఫీసులో పొదుపు ఖాతా అవసరం. మీకు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు ఉంటే, మీరు ఒకదానితో మాత్రమే నమోదు చేసుకోవచ్చు.ప్రీమియం ఎలా చెల్లించబడుతుంది ?బీమా ప్రీమియం మీ ఖాతా నుండి ఆటో-డెబిట్ వ్యవస్థ ద్వారా స్వయంచాలకంగా డెబిట్ అవుతుంది

శనివారం,
నవంబర్ 29, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# మెగాస్టార్ అభిమానులకు సారీ చెప్పిన హీరోయిన్ కీర్తి సురేష్!



తెలుగు సినిమా పరిశ్రమలో ఒక చిన్న వ్యాఖ్య మాత్రమే ఎలా పెద్ద వివాదంగా మారిపోతుందో%ౌ% ఇటీవల కీర్తి సురేష్ ద్వారా మళ్లీ చూశాం. మెగాస్టార్ చిరంజీవి, దళపతి విజయ్ మధ్య డాన్స్‌ను పోలుస్తూ ఆమె చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో భూకంపాన్ని తలపించాయనే చెప్పాలి . చిరంజీవి అభిమానులు ట్రోలింగ్స్ మొదలుపెట్టారు.వాటిపై కీర్తి సురేష్ తన 'రివాల్వర్ రీటా' చిత్ర ప్రమోషన్స్ సందర్భంగా హైదరాబాద్ ప్రెస్ మీట్‌లో స్పందించింది. "చిరంజీవి గారి అభిమానులను బాధపెట్టి ఉంటే నేను క్షమాపణలు చెబుతున్నాను" అంటూ ఆమె స్పష్టత ఇచ్చింది. ఇది కేవలం ఒక క్లారిఫికేషన్ కాదు, సెలబ్రిటీల మధ్య ఫ్యాన్ వార్స్‌ల ప్రస్తుత ట్రెండ్‌ను కూడా రిఫ్లెక్ట్ చేస్తుంది.గతంలో 'రఘు తాత' చిత్ర ప్రమోషన్స్ సందర్భంగా జరిగిన ఒక ఇంటర్వ్యూలో కీర్తి సురేష్‌కు "చిరంజీవి, విజయ్ ఇద్దరిలో ఎవరు బెస్ట్ డ్యాన్సర్?" అని ప్రశ్న వచ్చింది. ఆమె స్పాంటేనియస్‌గా "విజయ్ సర్" అని చెప్పింది. ఆ మాటలు వైరల్ అవ్వగానే మెగా అభిమానులు ఆగ్రహంతో రగిలిపోయారు. "డాన్స్‌కు ఫేమస్ మెగాస్టార్. అటువంటిది ఆమె ఎలా విజయ్ పేరు చెబుతుంది?" అంటూ ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రోలింగ్ మొదలెట్టారు. విజయ్ అభిమానులు కూడా డిఫెండ్ చేస్తూ ఫ్యాన్ వార్ మొదలైంది. ఇది 2024లో మొదలైనా, 2025 నవంబర్ 26న 'రివాల్వర్ రీటా' ప్రెస్ మీట్ వరకు కొనసాగింది.కీర్తి సురేష్ తన స్పందనలో మొదట హాస్యంగా మొదలుపెట్టింది. "నేను చిన్నప్పటి నుంచి విజయ్ సర్‌ను చూస్తూ పెరిగాను. ఆయన డాన్స్ నాకు ఇష్టం, అది నా ఛాయిస్. కానీ చిరంజీవి గారు కూడా లెజెండ్. ఆయనకు ఈ విషయం తెలుసు!" అంటూ చెప్పింది. ఆమె 'భోళాశంకర్' సినిమా షూటింగ్ సమయంలో చిరంజీవితో ఈ విషయం గురించి సరదాగా మాట్లాడానని, ఆయన స్పోర్టివ్‌గా స్వీకరించారని వెల్లడించింది. "ఆయనతో పని చేస్తుంటే 'సర్, విజయ్ డాన్స్ సూపర్' అని చెప్పేదాన్ని. ఆయన నవ్వేసి 'అరేయ్, నీ ఇష్టం అన్నారు" అంటూ గుర్తుచేసుకుంది. ఆమె మాటల్లో ఎవరినీ తక్కువ చేయాలని ఉద్దేశం లేదని స్పష్టం చేసింది.కీర్తి సురేష్ తన కెరీర్‌లో ఎలాంటి వివాదాలకు చోటివ్వలేదు. మలయాళం, తమిళం, తెలుగులో 50కి పైగా చిత్రాల్లో నటించిన ఆమె, 'మహానటి'తో నేషనల్ అవార్డ్ సాధించిన స్టార్. ఆమె తల్లి మేనకా కూడా చిరంజీవితో పని చేసిన నటి కావడం విశేషం. "చిరంజీవి గారు దేశంలోనే అతి పెద్ద స్టార్లలో ఒకరు. ఎవరూ తక్కువ కాదు, ఇద్దరూ లెజెండ్స్" అంటూ ఆమె రెస్పెక్ట్ చూపింది. ఈ క్షమాపణ తర్వాత అభిమానులు కొంత కూల్ అయినట్టు కనిపిస్తోంది. కొందరు "కీర్తి సారీ చెప్పింది, మంచిదే" అంటూ సపోర్ట్ చేస్తున్నారు.ఇప్పుడు అన్ని చూపులు 'రివాల్వర్ రీటా'పైనే. నవంబర్ 28న విడుదలయ్యే ఈ డార్క్ కామెడీలో కీర్తి టైటిల్ రోల్‌లో అలరిస్తుందని ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ఈ వివాదం ఆమె కెరీర్‌కు మైనస్ కాకుండా, ప్లస్ అవుతుందని అంచనా. కీర్తి సురేష్ మాటల్లోనే చెప్పాలంటే%ౌ% "నా ఇష్టం నా ఛాయిస్, కానీ ఎవరినీ బాధపెట్టాలనే ఉద్దేశం లేదు!" ఇలాంటి ఓపెన్‌నెస్‌తోనే ఆమె మరిన్ని హృదయాలను గెలుచుకుంటుంది.

# లవ్ ఫెయిల్యూర్ కథలే ఎక్కువ హీరో ధనుష్



కోలీవుడ్ స్టార్ ధనుష్ నటించే ఎక్కువ సినిమాలు లవ్‌స్టోరీలు, అందులోనూ లవ్ ఫెయిల్యూర్ ఎక్కువగా ఉంటాయి. నిజానికి ఆ పాత్రల్లో ధనుష్? చాలా సహజంగా నటిస్తారు. తాజాగా ఈ కథల ఎంపిక వెనకున్న రహస్యం ఏంటో ఆయనే స్వయంగా పంచుకున్నారు. ధనుష్, కృతిసనన్ జంటగా నటిస్తున్న 'తేరే ఇష్క్ మేన్' ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ ప్రమోషన్స్‌లో డైరెక్టర్ ఆనంద్ ఎల్ రాయ్, హీరోయిన్ కృతి సనన్‌లతో కలిసి పాల్గొంటున్నారు ధనుష్. గతంలో రాంఝునా (2013), అత్రంగి రే (2021) సినిమాల్లోనూ ధనుష్ లవ్ ఫెయిల్యూర్ పాత్రలే పోషించాడు. తాజాగా ఈ విషయంపై ధనుష్‌మాట్లాడుతూ 'నేను ఆనంద్‌ని అడిగాను. నన్ను ఇలాంటి కథలకే ఎందుకు పిలుస్తావు అని. కానీ దానికి ఆనంద్ చెప్పిన సమాధానం నన్ను ఆశ్చర్యపరిచింది. నాకు పర్ఫెక్ట్ లవ్ ఫెయిల్యూర్ ఫేస్ ఉంది అన్నారు. కృతి కూడా అవును అవును! అంటూ తల ఊపేసింది. దాంతో ఆరోజు నేను ఇంటికి వెళ్లాక అద్దం ముందు నిల్చుని చూసుకున్నాను. ఏంట్రా ఇది నా ముఖంటో లవ్? ఫెయిల్యూర్? అని రాసి ఉందా ఏంటి అని ఆలోచించా' అంటూ తన కథల ఎంపిక రహస్యాన్ని పంచుకున్నారు.ధనుష్ నటించిన 'రాంఝూనా'లో కుందన్, 'అత్రంగి రే'లో విక్కీ, ఇప్పుడు 'తేరే ఇష్క్ మేన్'లో శంకర్%ౌ% అన్నీ ఒకే తరహా ఎమోషనల్ బ్రోకెన్ లవర్స్! 'ఈ మాత్రం ముఖం ఉంటే ప్రేక్షకులు ఆటోమాటిక్‌గా బాధపడతారు, ఏడుస్తారు, ఫైనల్‌గా క్లాప్స్ కొడతారు!' అంటూ ధనుష్ తనకు తానే చెప్పుకున్నారట. సాధారణ హ్యాండ్‌సమ్ హీరోల్లా కాకుండా, తన 'లవ్ ఫెయిల్యూర్ ఫేస్'నే బ్రాండ్‌గా మార్చుకుని పాన్ ఇండియా స్టార్ అయిపోయారు.కుందన్ వంటి పాత్రలను పోషించడానికి జాగ్రత్త, సమతుల్యత అవసరమని ధనుష్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. 'రాంఝూనా' మామూలుగానే కనిపిస్తుంది, కానీ పోషించడానికి చాలా క్లిష్టమైన పాత్ర. కొందరు కుందన్‌ను ఇష్టపడకపోవచ్చు కానీ ఆ పాత్ర పోషించడానికి చాలా సాధన, హోంవర్క్ చేశానంటూ లవ్? ఫెయిల్యూర్? పాత్రలు పోషించడం వెనకున్న కష్టాన్ని పంచుకున్నారు ధనుష్?. మరి 'తేరే ఇష్క్ మేన్'లో శంకర్?గా ఎలా అలరిస్తారో చూడాలి!

## 4నెలల్లో 4 సినిమాలు యంగ్ బ్యూటీ



టాలీవుడ్‌లో అడుగుపెట్టింది మొదలు వరుస హిట్లతో 'గోల్డెన్? లెగ్ అని పేరు తెచ్చుకుంది. సినిమా ఏదైనా ఈ బ్యూటీ ఉంటే చాలు బాక్సాఫీస్? వద్ద కాసుల పంటే. కథల ఎంపికలో జాగ్రత్తవహిస్తున్న ఈ బ్యూటీ అటు కోలీవుడ్‌లోనూ ఇటు టాలీవుడ్?లోనూ స్టార్ హీరోల సరసన ఛాన్స్ కొట్టేస్తూ దూసుకుపోతోంది. ప్రస్తుతం భారీ డిమాండ్ ఉన్న భామల్లో ఒకరైన ఈ బ్యూటీ లైనప్? చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే!ఎందుకంటే రాబోయే నాలుగు నెలల్లోనే ఆమె నటిస్తున్న నాలుగు భారీ సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. ఒక్కో నెలకు ఒక్కో బిగ్ రిఇది సాధారణ విషయం కాదు, సూపర్ స్టార్‌డమ్‌కు సంకేతం! ఇంతకీ అంత డిమాండ్ ఉన్న హీరోయిన్ ఎవరు ఏంటా సినిమాలుమాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్థాయికి.ఈ లక్కీ బ్యూటీ మరెవరో కాదు.. సంయుక్తా మేనన్! కేరళలో జన్మించి మలయాళంలో డెబ్యూ చేసిన ఈ బ్యూటీ, తర్వాత తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో సెటిల్ అయింది. తెలుగులో 'బింబిసార','సర్', 'విరూపాక్ష'.. గ్లామర్‌తో పాటు ఎమోషనల్ డెప్త్ ఇచ్చాయి. ఇప్పుడు ఆమె బిజీ షెడ్యూల్ మామూలుగా లేదు.. డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు ఆమె డేట్ల కోసం తిరుగుతున్నారు. ఈ నాలుగు రిలీజ్‌లు ఆమె కెరీర్‌ను మరింత హైట్స్‌కు చేర్చుతాయని ఇండస్ట్రీ టాక్?.మాలీవుడ్? నుంచి పాన్ ఇండియా లెవెల్‌కు ఎదిగిన సంయుక్తఇప్పుడు తెలుగు, హిందీ ప్రేక్షకులను కూడా తన వైపు తిప్పుకుంది. ఆమె గ్లామర్, యాక్టింగ్, డాన్స్%ౌ% అన్నీ కలిసి ఒక పర్ఫెక్ట్ ప్యాకేజీ. ఇప్పుడు ఆమె వరుస బ్లాక్‌బస్టర్లతో థియేటర్లను షేక్ చేయడానికి రెడీ అయిపోయింది.ప్రస్తుతం సంయుక్త ఫుల్ ఫామ్‌లో ఉంది. ఈ ఏడాది చివర్లోనే ఆమె సినిమా రన్? మొదలవుతుంది. డిసెంబర్ 5, 2025న 'అఖండ 2' రిలీజ్ కానుంది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో ఈ మాస్ యాక్షన్ ఎపిక్ కోసం బాలయ్య అభిమానులను ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంయుక్త ఇందులో లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇక వచ్చే ఏడాది సంయుక్త వరుసగా రెండు సినిమాలతో డబుల్ డోస్ ఇవ్వనుంది. మొదటిది 'స్వయంభు' %–% నిఖిల్ సిద్ధార్థ్ సరసన సంయుక్త రొమాన్స్ ట్రాక్‌లో కనిపించబోతోంది.ఫిబ్రవరి 13, 2026న వస్తున్న ఈ లవ్ స్టోరీలో సంయుక్త ఇప్పటివరకు టచ్? చేయని జానర్లో కనిపించనుందని టాక్?. అంతేకాదు, చాలా కాలంగా వాయిదా పడిన 'నారి నారి నడుమ మురారి' కూడా ఫిబ్రవరిలోనే రిలీజ్ కానుందట. అంతేకాదు, ఏప్రిల్ 2026లో సంయుక్త మొదటి హిందీ సినిమా కూడా రిలీజ్? కానుందట. ఈ నాలుగు సినిమాల రిలీజ్? తర్వాత సంయుక్త మరింత బిజీ అవుతుందని టాలీవుడ్? టాక్?. అదెంతవరకు నిజమవుతుందో చూడాలి మరి!

# సినిమాల్లోనే కాదు మార్షల్ ఆర్ట్స్‌లోనూ దుమ్మురేపుతున్న భామ



సినీ సెలబ్రెటీలు కేవలం నటనలోనే కాదు.. తమ ప్రతిభను ఇతర రంగాల్లోనూ కనబరుస్తూ ఉంటారు.. కొంతమంది స్పోర్ట్స్ లో మరికొంతమంది పెయింటింగ్, ఇంకొంతమంది రేసింగ్ ఇలా రాణిస్తూ దూసుకుపోతున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్.. మనదగ్గర ఉన్న హీరోయిన్స్ లో చాలా మంది మల్టీ టాలెంటడ్ ముద్దుగుమ్మలు ఉన్నారు వారిలో పై ఫొటోలో కనిపిస్తున్న నటి ఒకరు. సినీ సెలబ్రెటీలు కేవలం నటనలోనే కాదు.. తమ ప్రతిభను ఇతర రంగాల్లోనూ కనబరుస్తూ ఉంటారు.. కొంతమంది స్పోర్ట్స్ లో మరికొంతమంది పెయింటింగ్, ఇంకొంతమంది రేసింగ్ ఇలా రాణిస్తూ దూసుకుపోతున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్.. మనదగ్గర ఉన్న హీరోయిన్స్ లో చాలా మంది మల్టీ టాలెంటడ్ ముద్దుగుమ్మలు ఉన్నారు వారిలో పై ఫొటోలో కనిపిస్తున్న నటి ఒకరు. తన అందంతో అభినయంతో ప్రేక్షకులను మెప్పించే ఈ చిన్నది. సినీ సెలబ్రెటీలు కేవలం నటనలోనే కాదు.. తమ ప్రతిభను ఇతర రంగాల్లోనూ కనబరుస్తూ ఉంటారు.. కొంతమంది స్పోర్ట్స్ లో మరికొంతమంది పెయింటింగ్, ఇంకొంతమంది రేసింగ్ ఇలా రాణిస్తూ దూసుకుపోతున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్.. మనదగ్గర ఉన్న హీరోయిన్స్ లో చాలా మంది మల్టీ టాలెంటడ్ ముద్దుగుమ్మలు ఉన్నారు వారిలో పై ఫొటోలో కనిపిస్తున్న నటి ఒకరు. తన అందంతో అభినయంతో ప్రేక్షకులను మెప్పించే ఈ చిన్నది.మరో రంగంలోనూ తన ప్రతిభను చాటుకుంటుంది. ఈ ముద్దుగుమ్మ మార్షల్ ఆర్ట్స్ లో తోపు ఆమె.. అలాగే బాక్సింగ్ లోనూ నైపుణ్యంలో టాప్. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? చేసింది తక్కువ సినిమాలే కానీ మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?మరో రంగంలోనూ తన ప్రతిభను చాటుకుంటుంది. ఈ ముద్దుగుమ్మ మార్షల్ ఆర్ట్స్ లో తోపు ఆమె.. అలాగే బాక్సింగ్ లోనూ నైపుణ్యంలో టాప్. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? చేసింది తక్కువ సినిమాలే కానీ మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?ఆమె ఎవరో కాదు.. అందాల భామ రితిక సింగ్.. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది వయ్యారి భామ రితిక సింగ్. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. తొలి సినిమానే అయినా.. ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది రితిక.ఆమె ఎవరో కాదు.. అందాల భామ రితిక సింగ్.. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది వయ్యారి భామ రితిక సింగ్. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. తొలి సినిమానే అయినా.. ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది రితిక. ఇక అందాల భామ రితికా సింగ్ 16 డిసెంబర్ 1994న ముంబైలో జన్మించింది.. రితిక నటి మాత్రమే కాదు ఆమె గొప్ప మార్షల్ ఆర్టిస్ట్ కూడా.. చిన్నప్పటి నుంచి ఈ ముద్దుగుమ్మకు క్రీడలంటే మక్కువ ఎక్కువ. అంతే కాదు ఆమె బాక్సర్ కూడా. ఇక అందాల భామ రితికా సింగ్ 16 డిసెంబర్ 1994న ముంబైలో జన్మించింది.. రితిక నటి మాత్రమే కాదు ఆమె గొప్ప మార్షల్ ఆర్టిస్ట్ కూడా.. చిన్నప్పటి నుంచి ఈ ముద్దుగుమ్మకు క్రీడలంటే మక్కువ ఎక్కువ. అంతే కాదు ఆమె బాక్సర్ కూడా.2009లో ఆసియా ఇండోర్ గేమ్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. అలాగే సూపర్ ఫైట్ లీగ్‌ను గెలిచింది. దీని తరువాత, ఆమె సుధా కొంగర దర్శకత్వం వహించిన "ఇరుతి చూడ్" చిత్రంలో ప్రధాన పాత్రలో నటించడంతో నటిగా అరంగేట్రం చేసింది. అదే సినిమా గురు టైటిల్ తో తెలుగులో రీమేక్ అయ్యింది. మొదట్లో నటనపై ఆసక్తి లేని రితిక తన మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది2009లో ఆసియా ఇండోర్ గేమ్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. అలాగే సూపర్ ఫైట్ లీగ్‌ను గెలిచింది. దీని తరువాత, ఆమె సుధా కొంగర దర్శకత్వం వహించిన "ఇరుతి చూడ్" చిత్రంలో ప్రధాన పాత్రలో నటించడంతో నటిగా అరంగేట్రం చేసింది. అదే సినిమా గురు టైటిల్ తో తెలుగులో రీమేక్ అయ్యింది. మొదట్లో నటనపై లేని రితిక తన మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది

# బిగ్ బాస్ లిలో సరదా సన్నివేశాలు



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లో 81వ రోజు ఎపిసోడ్ పూర్తిగా వినోదాత్మకంగా సాగింది. మాజీ కంటెస్టెంట్లు వరుసగా హౌస్‌లోకి ఎంట్రీ ఇస్తూ, హౌస్‌మేట్స్‌తో కలిసి టాస్కులు, సరదా సన్నివేశాలతో ఎపిసోడ్‌కి రంగులద్దారు. మొదటగా యావర్ హౌస్‌లోకి అడుగుపెట్టాడు. రాగానే తనూజతో ఫ్లర్టింగ్ చేస్తూ హౌస్‌ను నవ్వులతో నింపాడు. యానిమల్ మూవీ నుంచి 'ఎవరెవరో' పాట ప్లే అవుతుండగా తనూజకు రొమాంటిక్ స్టైల్‌లో ప్రపోజ్ చేయడం హైలైట్‌గా నిలిచింది. యావర్‌కు ఇచ్చిన టాస్క్‌లో ఇమ్మాన్యుయేల్‌ను పోటీదారుడిగా ఎంచుకోగా, చివరికి ఇమ్మాన్యుయేల్ విజయం సాధించాడు.ఇదిలా ఉండగా, హౌస్‌లో కొంతసేపు టెన్షన్ వాతావరణం నెలకొంది. భరణి తన మెడిసిన్స్ కనిపించడం లేదంటూ కెప్టెన్ రీతూకి కంప్లైంట్ చేశాడు.ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న రీతూ, హౌస్‌మేట్స్‌ను అలర్ట్ చేసింది. చివరకు ఆ మెడిసిన్స్ సంజన దగ్గర ఉన్నట్లు తెలిసి, పరిస్థితి మరింత తీవ్రం కాకముందే ఆమె వాటిని తిరిగి ఇచ్చేసింది.ఈ చర్చలో దివ్య మధ్యలో మాట్లాడడం భరణికి నచ్చకపోవడంతో ఇద్దరి మధ్య ఘర్షణ తలెత్తి పెద్ద వాదనగా మారింది.తర్వాత హౌస్‌లోకి శోభా శెట్టి ఎంట్రీ ఇచ్చింది. ఆమె రాగానే ఇమ్మాన్యుయేల్ సరదాగా జోకులు వేస్తూ హౌస్‌లో నవ్వులు పంచాడు. శోభా తనకి పోటీగా దివ్యను ఎంచుకోగా, టాస్క్‌లో దివ్య విజయం సాధించింది. తర్వాత సోహైల్ ఎనర్జిటిక్ ఎంట్రీ హౌస్‌లో మరోసారి ఉత్సాహాన్ని నింపింది. హౌస్‌మేట్స్ కోసం చికెన్, పాలు, కాఫీ తన తరహాలోనే మొదట ఫోటోల్నే పంపి ఆటపట్టించాడు. అనంతరం నిజంగానే హౌస్‌కు ఫుడ్ ఐటమ్స్ పంపించాడు.సోహైల్‌తో జరిగిన టాస్క్‌లో సంజన, రీతూ ఇద్దరూ విజయం సాధించారు. ఇంతలో చివరి కెప్టెన్సీ రేస్‌కు కంటెండర్లుగా కళ్యాణ్, పవన్, ఇమ్మాన్యుయేల్, దివ్య, సంజన, రీతూ అర్హత సాధించారు. వారిని బిగ్ బాస్ ప్రశంసిస్తూ అభినందనలు తెలిపాడు. 81వ రోజు ఎపిసోడ్ మొత్తం సస్పెన్స్, ఫన్, వాదోపవాదాలతో ప్రేక్షకులను బాగా అలరించింది. మరి చివరి కెప్టెన్ ఎవరు అవుతారు అనే ఆసక్తి అందరిలో ఉంది. బిగ్ బాస్ సీజన్ 9 చివరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో ప్రేక్షకులకి మంచి వినోదం పంచే ప్లాన్స్ చేస్తున్నారు నిర్వాహకులు..

# జిగ్రీస్‌తో కొత్త ఉత్సాహం

'జిగ్రీస్' సినిమాలో తాను పోషించిన పాత్రతో యూత్ బాగా కనెక్ట్ అవుతున్నారని చెప్పారు చిత్ర హీరో కృష్ణ బూరుగుల. ఇటీవలే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా కృష్ణ బూరుగుల మాట్లాడుతూ 'షార్ట్‌ఫిల్మ్ చేసిన అనుభవంతో యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్నా. అనంతరం ఇండస్ట్రీలోకి వచ్చాను. రాజమౌళి 'ఆర్ఆర్ఆర్' సినిమాలో చిన్న రోల్ చేశాను. కానీ అది ఎడిటింగ్‌లో పోయింది. అవకాశం మిస్సయినా ఆ సినిమాలో నటించడం నాకు ధైర్యాన్నిచ్చింది' అన్నారు.మానాన్న నక్సలైట్, కృష్ణమ్మ వంటి చిత్రాలతో పాటు 'ఏటీఎం' వెబ్‌సిరీస్ నటుడిగా తనకు గుర్తింపును తీసుకొచ్చాయని, ఇక 'జిగ్రీస్' సినిమా కెరీర్‌కు కొత్త ఉత్సాహాన్నిచ్చిందని ఆయన తెలిపారు. "జిగ్రీస్' నా రియల్‌లైఫ్‌కు భిన్నమైన పాత్ర. పాత్రకు తగ్గట్లు నా లుక్ మార్చుకున్నా. ఈ సినిమా బాగుందని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మెచ్చుకున్నారు. యూత్ నా క్యారెక్టర్‌తో కనెక్ట్ అయ్యారు. ఏ సినిమా చేసినా నా పాత్రలో కొత్తదనం ఉండాలని కోరుకుంటా' అని కృష్ణ బూరుగుల పేర్కొన్నారు



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com